teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

## లీడర్లు దోషులుగా ఉన్న కేసుల్లో విచారణ తీరుపై హైకోర్టు అసంతృప్తి

సమన్లు జారీ చేయడంలోనూ లేటెందుకు

నెల రోజుల్లో కేవలం తొమ్మిది మందికే సమన్లు

ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించిన ధర్మాసనం



.. వివరాలు 2లో

ములుగు | సంపుటి : 02 | సంచిక : 424 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 5 జూలై 2024 | పేజీలు : 08 | వెల ' 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## మంత్రి వర్గ విస్తరణ ఏఐసీసీ పెద్దల పరిశీలనలో ఉంది

### మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

న్యూ ఢిల్లీ, జూలై 04 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయనతోపాటు ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పలువురు నాయకులు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. పీసీసీ చీఫ్, కేబినెట్ విస్తరణ అంశాలపై హైకమాండ్ దే తుది నిర్ణయమని, మంత్రి వర్గ విస్తరణ ఏఐసీసీ పెద్దల పరిశీలనలో ఉందని అన్నారు. పీసీసీ చీఫ్, కేబినెట్ విస్తరణపై మీడియాలోనే విస్తృతంగా ప్రచారం జరుగుతోందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధ్యాయం ముగిసిందని, ఆ పార్టీది గతమేనని, భవిష్యత్ లేదని అన్నారు. బీఆర్ఎస్ ను టార్చిలైట్ వేసి వెతకాల్సిన పరిస్థితి ఉందన్నారు. కొత్త పీసీసీని నియమించాలని అధిష్టాన్ని కోరినట్లు సీఎం తెలిపారు. కేబినెట్ విస్తరణపై మీడియాలో వస్తున్న అవాస్తవాలు సీఎం ఖండించారు. మీడియానే కేబినెట్ ను విస్తరించింది.. వాయిదా వేసిందని అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులపై ప్రధాని, హోం మినిస్టర్ తో చర్చించామని ఆయన అన్నారు.





## ఆపత్కాల చికిత్సకు ఆసరాగా..

### రాష్ట్ర సర్కారు రూ.లక్ష ఉచిత వైద్యం

గోల్డెన్ అవర్‌లో ప్రాణాలు కాపాడే ప్రయత్నానికి ప్రణాళికలు

ప్రత్యేక ట్రామాకేర్ వ్యవస్థను ప్రవేశ పెట్టనున్న సర్కార్



హైదరాబాద్, జూలై 04 (తీన్మార్ న్యూస్): జీవిత ప్రయాణంలో రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు గుండెపోటు వచ్చినప్పుడు ఆత్మహత్యాయత్నం జరిగినప్పుడు బాధితులకు తక్షణం వైద్య సాయం అందితే ప్రాణం నిలబడుతుంది, మరి ఆ ఆపత్కాలంలో ఎంతమంది వద్ద చికిత్సకు సరిపడా డబ్బులుంటాయి.. డబ్బుల్లేక.. గోల్డెన్ అవర్ లో చికిత్స లభించక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే సరైన సమయంలో వైద్యసాయం అందించి.. ప్రాణాలు నిలబెట్టడం ద్వారా బాధిత కుటుంబాల్లో

మిగతా 2 లో

## కరెంట్ సరఫరాపై విద్యుత్ సంస్థలు స్పెషల్ ఫోకస్

పోల్ టు పోల్ శాటిలైట్ సర్వే చేపట్టిన డిస్కంలు

విద్యుత్ వ్యవస్థ బలోపేతం కోసం కదిలిన యంత్రాంగం

ప్రత్యేక యాప్‌లో వివరాలు అప్‌లోడ్

మెరుగైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం



రాష్ట్రంలో కరెంట్ సరఫరాపై విద్యుత్ సంస్థలు స్పెషల్ ఫోకస్‌పెట్టాయి. కరెంట్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు డిస్కంలు ప్రయత్నాలు మొదలెట్టాయి. కరెంటు వ్యవస్థ పనితీరును ఎప్పటికప్పుడు తెలుసుకొని బలోపేతం చేసే దిశగా కదిలాయి.

తెలంగాణ బ్యూరో, జూలై 04 (తీన్మార్ న్యూస్):ప్రత్యేకమైన సాఫ్ట్ వేర్, అప్లికేషన్‌ను వినియోగించి పోల్ టు పోల్ వివరాలు నమోదు చేసేందుకు అధికారులు శాటిలైట్ సర్వే చేపడుతున్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన వివరాలన్నీ సేకరించి, ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేయనున్నారు. దీంతో హైదరాబాద్ కార్పొరేట్ ఆఫీస్ నుంచే ఉన్నతాధికారులు ఆన్‌లైన్‌లో ఆయా ఏరియాల్లో కరెంటు సరఫరా వ్యవస్థ పనితీరును పర్యవేక్షించే అవకాశం

మిగతా 2 లో

## ప్రమాదాలను అరికట్టుటకు కఠినతర ట్రాఫిక్ నియమాలు

### నిబంధనలు అతిక్రమిస్తే భారీ మూల్యం తప్పదని హెచ్చరికలు



.. వివరాలు 2లో

## విభజన చట్టాలలోని అంశాలపై హోంమంత్రి, ప్రధానమంత్రితో చర్చలు

### తెలంగాణ సీఎం, డెప్యూటీ సీఎంల వాఖ్యలు

న్యూ ఢిల్లీ, జులై 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ఏర్పాటులో భాగంగా విభజన చట్టాలలోని అంశాల గురించి హోంమంత్రి, ప్రధాన మంత్రితో చర్చించామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రెస్ మీట్లో తెలిపారు. రెండవ రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిలు ప్రధాన మంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రిని కలిశారు. రాష్ట్రానికి రావాల్సిన పెడింగ్ బిల్లులను, సంక్షేమ కార్యక్రమాలను గురించి రాత పూర్వకంగా వినతి పత్రం ఇచ్చారు. ఆక్షన్ లేకుండా సిగ్గరేణి బొగ్గుగనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని, డిఫెన్స్ భూములను అభివృద్ధి కార్యక్రమాలకు

మిగతా 2 లో



## గ్రూప్-1 మెయిన్స్‌కి 1:100 నిష్పత్తి సాధ్యం కాదు

### తేల్చి చెప్పేసిన టీఎస్‌పీఎస్సీ





హైదరాబాద్, జులై 04 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 మెయిన్స్‌కి 1:100 నిష్పత్తి ఎట్టిపరిస్థితిలో సాధ్యం కాదని తేల్చి చెప్పింది. ఈ నిబంధనల ప్రకారం 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలని కొందరు అభ్యర్థులు ఇటీవల హైకోర్టును ఆశ్రయించిన విషయం తెల్సిందే. ఆ అభ్యర్థనలను


మిగతా 2 లో

## జులై 6న జరగనున్న టీజీ సీపీగెట్ పరీక్షలు

### అందుబాటులో సీపీగెట్ పరీక్షల హాల్‌టికెట్లు

తెలంగాణ బ్యూరో, జులై 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పీజీ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకాం, ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ రాష్ట్ర కామన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్షలు (టీజీ సీపీగెట్ 2024) జులై 6న జరగనున్నాయి. పరీక్షలు ఉస్మానియా

మిగతా 2 లో







## రానున్న మూడు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు

### హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడి

తెలంగాణ బ్యూరో, జూలై 04 (తీన్మార్ న్యూస్): రానున్న మూడు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. గురువారం, శు క్రవారం, ఎల్లుండి చాలా చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం మారుతి రుతుపవనాలు రాష్ట్రంలో చురుగ్గా కదులుతున్నాయని, 7వ తేదీ నుండి మూడురోజుల పాటు

మిగతా 2 లో

## రైతులు ఆత్మహత్యల పట్ల ప్రభుత్వం పట్టించుకోవడంలేదు

### ప్రభుత్వంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం



హైదరాబాద్, జూలై 4 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం

మిగతా 2 లో

## హన్మకొండ పార్టీ కార్యాలయ ఇటుక పెళ్ల కదిలించినా గాంధీభవన్ కూల్చేస్తాం

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



హన్మకొండ, జూలై 04 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హన్మకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఇటుక పెళ్ల కదిలించినా కూడా హైదరాబాద్‌లోని గాంధీభవన్ కూల్చేస్తామని

మిగతా 2 లో

# కరెంట్ సరఫరాపై విద్యుత్ సంస్థలు స్పెషల్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి

కలుగనుంది.

**ఇక వివరాలన్నీ యాప్‌లోనే**


విద్యుత్ డిస్కంల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో ఉండే సబ్ స్టేషన్ల వివరాలు, ఫీడర్లు, కేటగిరీల వారీగా ఉన్న కరెంటు లైన్లు, కరెంట్ రెగ్యులేటరీ కెపాసిటీ వివరాలు సేకరిస్తున్నారు. కరెంట్ పోల్‌ల మధ్య దూరం, జీపీఎస్ వారీగా వాటి లొకేషన్, పోల్ కెపాసిటీ, పోల్‌పై ఉండే ఐరన్ కాసారాలు, కరెంటు తీగల పరిమాణం, లైన్లకు ఏరకమైన ఇన్సులేషన్ వాడారు? తదితర వివరాలన్నింటితో పాటు ఆయా పరికరాల ఫొటోలను నంబర్‌తో ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. రాష్ట్రంలో జిల్లాలు, ఏరియాల వారీగా అక్కడ ఇప్పటి వరకు ఎన్ని కరెంట్ పోల్స్ ఏర్పాటు చేశారు? వాటి కెపాసిటీ ఎంత? ఏ సబ్ స్టేషన్ పరిధిలో ఎన్ని కరెంట్ పోల్స్ ఉన్నాయి? కరెంట్ లైన్ల పనితీరు ఎలా ఉంది? ఎలాంటి ఫీడర్లు ఉన్నాయి? లాంటి వివరాలు సేకరించే పనిలో క్షేత్రస్థాయి అధికారులు నిమగ్నమయ్యారు. తాజాగా చేపడుతున్న కరెంట్ సర్వేలో ప్రతి ఏటా ఎన్ని కొత్త లైన్లు వేస్తున్నారు? కరెంట్ పోల్స్ ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు? వీటి కోసం ఎన్ని నిధులు వెచ్చించారు? తదితర వివరాలన్నీ అంచనా వేయొచ్చని ఆఫీసర్లు అంటున్నారు. ఈ సర్వేను విడతలవారీగా కొనసాగిస్తామని డిస్కం అధికారులు చెబుతున్నారు. ఈ ప్రత్యేక సర్వే ద్వారా సేకరించిన వివరాలతో భవిష్యత్తులో ఎక్కడ కరెంట్ సమస్య వచ్చినా సులభంగా పరిష్కరించొచ్చని అంటున్నారు.

**దశలవారీగా శాటిలైట్ సర్వే**

కరెంటు సరఫరాను పర్యవేక్షించే కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల్లోని విద్యుత్‌వ్యవస్థపై సర్వే చేస్తున్నారు. ఆ తర్వాత దశలవారీగా మండల కేంద్రాలు, గ్రామాల్లో ఈ సర్వే చేపట్టనున్నారు. గృహ వినియోగదారులు వినియోగించే 33 కేవీ, 11 కేవీ లో టెన్షన్ లైన్ల వారీగా, కరెంట్‌పోల్స్ వారీగా పోల్ టు పోల్ సర్వే చేయాలని సిబ్బందికి సదరన్ డిస్కం సీఎండీ ఆదేశాలు ఇచ్చారు. దీంతో టీజీఎస్‌పీడీసీఎల్ పరిధిలోని జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో సిబ్బంది రంగంలోకి దిగి శాటిలైట్ సర్వే నిర్వహిస్తున్నారు.



## హన్మకొండ ఎస్టీపీఐ సెంటర్ ను ఐటి శాఖ మంత్రి ఆకస్మిక తనిఖీ



హన్మకొండ, జులై 04 (తీన్మార్ న్యూస్): హనుమకొండలోని ఐటీ పార్క్ ఎస్పీఐటీ సెంటర్ ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఎస్టీపీఐ సెంటర్ లో ఉన్న యానిమేషన్, ఐటి ఉద్యోగులు, ప్రభుత్వ అధికారులతో మాట్లాడారు. వర్క్ ఫ్రం హెూం వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లోనూ ఐటీ నిపుణులు ఉంటున్నారని మంత్రి అన్నారు. భవిష్యత్తు అంతా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మీదనే ఆధారపడి ఉందని, అందుకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఐటీ వ్యవస్థను బలోపేతం చేస్తోందన్నారు ఐటీ శాఖ మంత్రి. ప్రపంచ అవసరాలకు అనుగుణంగా ఐటీ నిపుణులను తయారు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు రూపొదింస్తుంది. బీఎఫ్ఎస్ఐ కోర్సులతో ఉద్యోగావకాశాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నాం దీనికోసం పట్టణాల్లోని కాలేజీల్లో బీఎఫ్ఎస్ఐ, డేటా సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డెవలప్మెంట్ కోర్సుల ద్వారా కోచింగ్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నమని ఐటీ శాఖమంత్రి వివరించారు.

## ఆపత్కాల చికిత్సకు ఆసరాగా..

మొదటి పేజీ తరువాయి

ఆనందం నింపేందుకు రాష్ట్ర సర్కారు ప్రత్యేకంగా ట్రామాకేర్ వ్యవస్థను ప్రవేశపెట్టనుంది. బాధితులను దగ్గర్లోని ఆస్పత్రికి వెళితే అక్కడ పైసా అడగకుండా రూ.లక్ష దాకా పూర్తి ఉచితంగా వైద్యం అందించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇది ఇప్పటికే తమిళనాడులో అమల్లో ఉంది. అక్కడి వ్యవస్థపై అధ్యయనం చేసేందుకు ఆరోగ్య శాఖ నుంచి అధికారుల బృందాన్ని తమిళనాడుకు రాష్ట్ర ప్రభుత్వం పంపింది. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో చికిత్స అందించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వాస్పత్రులు, ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ బాధితులకు చికిత్స అందించేలా తమిళనాడు ప్రభుత్వం ఒక వ్యవస్థను రూపొందించింది. దీని ద్వారా ప్రమాదాలు, గుండెపోటు, ఆత్మహత్యాయత్నం వంటి పరిస్థితుల్లో అత్యవసర వైద్యం కోసం బాధితులకు రూ.లక్ష దాకా ఉచిత చికిత్స అందిస్తున్నారు. ఈ ఖర్చును ప్రభుత్వమే భరిస్తోంది. కాగా అధ్యయనానికి తమిళనాడు వెళ్లిన బృందంలో వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్, మెడికల్ కార్పొరేషన్ ఎండీ సహదేవ్ ఉన్నారు.

## జులై 6న జరగనున్న టీజీ సీపీగెట్ పరీక్షలు

మొదటి పేజీ తరువాయి

యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగుతాయి. ఈ పరీక్షలు జులై 10, 14 తేదీల్లో మినహా జులై 16 వరకు నిర్వహించనున్నారు. సీపీగెట్ పరీక్షల హాల్‌టికెట్లను ఓయూ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చింది. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ, ఎగ్జామ్ పేపర్ వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఓ ప్రకటనలో పేర్కొంది. టీజీ సీపీగెట్ 2024లో వచ్చిన ర్యాంకు ఆధారంగా రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, మహిళా యూనివర్సిటీ, జేఎన్‌టీయూహెచ్ పరిధిలోని దాదాపు 297 పీజీ కాలేజీల్లో మొత్తం 51 కోర్సుల్లో ప్రవేశాలు చేపడతారు. సీపీగెట్ ప్రవేశ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షకు సంబంధించిన ఇతర సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

## గ్రూప్-1 మెయిన్స్‌కి 1:100 నిష్పత్తి సాధ్యం కాదు

మొదటి పేజీ తరువాయి

పరిశీలించాలని టీఎస్‌పీఎస్సీకి కోర్టు సూచించింది. సాధారణ పరిపాలనశాఖ జారీ చేసిన జీవో.55లోని నిబంధనల ప్రకారం ఆ అభ్యర్థనను తిరస్కరిస్తున్నట్లు టీఎస్‌పీఎస్సీ స్పష్టం చేసింది. వారంలో విడుదలకానున్న ఫలితాలు

టీఎస్‌పీఎస్సీ 563 గ్రూప్-1 పోస్టులకు జూన్ 9వ తేదీ ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన విషయం తెల్సిందే. ఈ ఫలితాలతో పాటు తుది కీ కూడా విడుదల చేసే అవకాశం ఉంది. అలాగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు 1:50 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుందని టీఎస్‌పీఎస్సీ స్పష్టం చేసిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో గ్రూప్-1 ఫలితాలు కూడా ఈ వారంలో ఏక్షణంలోనైన విడుదల చేసే అవకాశం ఉంది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**గ్రూప్-1 మెయిన్స్-2024 పరీక్ష తేదీలు ఇవే**

టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్-2024 పరీక్షలు అక్టోబర్ 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈసారి గ్రూప్-1 పరీక్షకు 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో 3.02 లక్షల మంది (74%) ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యారు.

## హన్మకొండ పార్టీ కార్యాలయ ఇటుక పెళ్ల కదిలించినా గాంధీభవన్ కూల్చేస్తాం

మొదటి పేజీ తరువాయి


హెచ్చరించారు. గాంధీభవన్ ఒక్కటే కాదని.. జిల్లా కార్యాలయనూ టచ్ చేస్తామన్నారు. బీఆర్ఎస్ కార్యాలయాలను కూల్చివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందన్నారు. పార్టీ కార్యాలయాలకు భూములు ఇవ్వాలన్న జీవో కేసీఆర్ తెచ్చింది కాదన్నారు. హైదరాబాద్ గాంధీభవన్ కూడా మాలాగా తీసుకున్నదేనని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. జీవోలను అనుసరించే బీఆర్ఎస్ కార్యాలయాలకు అప్పటి తమ ప్రభుత్వం భూములు కేటాయించిందన్నారు. పార్టీ కార్యాలయాలను తామేమీ కమర్షియల్‌గా వాడుకోవడం లేదని పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. వరంగల్ కాంగ్రెస్ కార్యాలయంలో కొంతభాగం యూనియన్ బ్యాంక్ కు కిరాయికిచ్చారన్నారు. కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయాన్ని ఏకంగా ఫంక్షన్ హాల్‌గా మార్చేశారని పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## విభజన చట్టాలలోని అంశాలపై హెూంమంత్రి, ప్రధాన మంత్రితో చర్చలు

మొదటి పేజీ తరువాయి

ఇవ్వాలని కోరినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క తెలిపారు. ఎన్నికల తర్వాత రాష్ట్ర అభివృద్ధిపైనే పూర్తిగా దృష్టి పెట్టామని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రాష్ట్రానికి రైల్వే కోచ్ ప్రాజెక్ట్, ప్రతి జిల్లాకు ఓ నవోదయ, కస్తూర్బా స్కూల్స్ ఐటీఐఆర్ ప్రాజెక్ట్ కు తిరిగి అనుమతి మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తెలంగాణాలో డ్రగ్స్ నిర్మూలన, సైబర్ సెక్యూరిటీకి సహకరించాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన 29 మంది ఐపీఎస్ ఇద్యోగులను కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రి మోదీని కోరినట్లు తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం గురించి చర్చించారు. తెలంగాణకు 25లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరినట్లు తెలిపారు.

## లీడర్లు దోషులుగా ఉన్న కేసుల్లో విచారణ తీరుపై హైకోర్టు అసంతృప్తి



హైదరాబాద్, జులై 04 (తీన్మార్ న్యూస్): ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర ప్రజాప్రతినిధులు (లీడర్లు) దోషులుగా ఉన్న కేసుల్లో విచారణ జరుగుతున్న తీరుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గత నెల విచారణ నుంచి ఇప్పటి వరకు ఏ మాత్రం పురోగతి లేకుండా, ఎక్కడి కేసులు అక్కడే ఉన్నాయని తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. నిందితులకు, సాక్షులకు సమన్లు జారీ చేయడంలో జాప్యమెందుకు జరుగుతోందని ప్రశ్నించింది. నెల రోజుల్లో కేవలం 9 సమన్లు మాత్రమే జారీ చేస్తారా ప్రభుత్వం తరపున వాదిస్తున్న అడ్వొకేట్ జనరల్‌ని ప్రశ్నించింది. కళ్లెదుటే వారు తిరుగుతున్నా సమన్లు ఎందుకు జారీ చేయడం లేదని నిలదీసింది. ఈ మేరకు నిందితులకు, సాక్షులకు సమన్ల జారీకి తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అనంతరం విచారణను జులై 23కు వాయిదా వేసింది. భారత సర్వోన్నత న్యాయస్థానం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటై ఈ అంశాన్ని సుమోటో పిటిషన్‌గా స్వీకరించిన విషయం విదితమే.

**రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో 115 కేసులు**

ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ టి.వినోద్ కుమార్‌తో కూడిన ప్రత్యేక ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. ఈ క్రమంలో హైకోర్టు రిజిస్ట్రీ తరపు సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ హైకోర్టుకు స్థాయీ నివేదిక ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 115 కేసులు నేతలపై పెండింగ్‌లో ఉన్నట్లు రిజిస్ట్రీ ఆ నివేదికలో పేర్కొంది. మరోవైపు 46 సమన్లు జారీ చేయాల్సి ఉందని తెలిపింది.

పురోగతి ఎందుకు లేదు

ఆ నివేదిక పరిశీలించిన ధర్మాసనం, కేసుల విచారణలో ఎలాంటి పురోగతి లేదని ప్రశ్నించింది. ఈ క్రమంలో అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ జోక్యం చేసుకుంటూ సమన్ల జారీలో ఎందుకు జాప్యం జరుగుతుందో వివరాలు తెలుకుంటామని బదులిచ్చారు. వెంటనే జారీ చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దీంతో ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణను జులై 23కు వాయిదా వేస్తూ కేసుల్లో నిందితులకు, సాక్షులకు సమన్ల జారీ చేయాలని, దానిపై పురోగతి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

## రైతులు ఆత్మహత్యల పట్ల ప్రభుత్వం పట్టించుకోవడంలేదు

మొదటి పేజీ తరువాయి

మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలు నిత్యకృత్యం అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేకపోవడం దుర్మార్గమన్నారు. ఖమ్మం జిల్లాలో మొన్న ఒక రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు వదిలితే, తన సమస్యకు పరిష్కారం చూపడం లేదనే ఆవేదనతో నిన్న సీఎం సొంత జిల్లాలోనే ఓ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. ఈ ఘటనలు మరువక ముందే నేడు ఖమ్మం జిల్లా, కారేపల్లి మండలం, ఆలియా తండాలో మరో రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు వదిలేందుకు సిద్ధమయ్యారన్నారు. రైతుల ఆత్మహత్యలు నివారించేందుకు, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించకపోవడం బాధాకరమన్నారు. ఈ ప్రభుత్వానికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ, పట్టెడన్నం పెట్టే రైతుల సంక్షేమం పట్ల లేదని విమర్శలు గుప్పించారు. పురుగుల మందే రైతన్నలకు పెరుగన్నం అయ్యే దుర్భర పరిస్థితులను ఏడు నెలల కాంగ్రెస్ పాలన మళ్లీ తీసుకువచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని, రైతుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## రానున్న మూడు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు

మొదటి పేజీ తరువాయి

వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. తెలంగాణాలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులతో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు అధికారులు. 8వ తేదీన భారీ వర్షా రాష్ట్రంలో మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి,ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ,జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులతో కూడిన కురిసే అవకాశం ఉందని గంటకు 30 నుండి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది ఐఎండీ.భారీవర్షాల నేపథ్యం లో రాష్ట్ర నికి 7 తారీకు నుండి ఎల్లో అలర్ట్ జారీ చేశారు హైద్రాబాద్ వాతావరణ శాఖ అధికారులు.

## గోదావరిఖని సింగరేణి జిఎం కార్యాలయం ఎదుట మహా ధర్నా

**ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐఎన్టియుసి నాయకులు, కార్మికుల నిరసనలు**






పెద్దపల్లి, జూలై 04 (తీన్మార్ న్యూస్): గోదావరిఖని సింగరేణి జిఎం. కార్యాలయం ఎదుట ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐఎన్ టియుసి నాయకులు, కార్మికులు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, అర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం తదితరులు పాల్గొన్నారు. 100 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక మరియు సింగరేణి ప్రాంత అభివృద్ధి వ్యతిరేక చర్యలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ కు బొగ్గు బ్లాకుల ఇవ్వాలని డిమాండ్ చేశారు. %వీవీణ=%-2015 చట్టానికి 13 మంది బీఆర్ఎస్ ఎం.పీ లు మద్దతు తెలిపి ప్రయివేటీకరణను ప్రోత్సహించారని ధర్మపురి అన్నారు.

## ప్రమాదాలను అరికట్టుటకు కఠినతర ట్రాఫిక్ నియమాలు

తెలంగాణ బ్యూరో, జులై 04 (తీన్మార్ న్యూస్): దేశంలో ప్రతిరోజూ ఎక్కడో అక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. డ్రైవర్లు చేస్తున్న తప్పిదాల వల్ల ఎంతోమంది అమాయకులు తమ ప్రాణాలు కోల్పోతున్నారు. అతి వేగం, నిర్లక్ష్యం, అవగాహన లేమి, మద్యం సేవించి వాహనాలు నడపడం ఇలా ఎన్నో కారణాల వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ట్రాఫిక్ నిబంధనలు ఎంత కఠినతరం చేసినా, చలాన్లు విధించినా వాహనదారులు వాటిని అతిక్రమిస్తూ చేస్తున్న తప్పిదాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు అంటున్నారు. తెలంగాణలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే భారీ మూల్యం తప్పదని హెచ్చరిస్తున్నారు ట్రాఫిక్ పోలీసులు. వివరాల్లోకి వెళితే తెలంగాణలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ నియమాలు కఠినతరం చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త నేర న్యాయ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రంలో తొలి కేసు హైదరాబాద్ చార్మినార్ పోలీస్ స్టేషన్ లో నమోదు అయింది. సదరు వాహనదారుడు నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపినందుకు అతడిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 281, 80(ఏ), 177 మోటర్ వెహికిల్ చట్టం కింద కేసు నమోదు చేశారు ట్రాఫిక్ పోలీసులు. తాజాగా తెలంగాణలో వచ్చిన కొత్త రూల్స్ వాటిని అతిక్రమిస్తే పడే జరిమానాలు ఏంటో తెలుసుకుందాం.

**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి విధించే జరిమానాలు :**

ది రెడ్ లైట్ సిగ్నల్ నిబంధన ఉల్లంఘన :
- గతంలో జరిమానా : రూ. 100
- ప్రస్తుతం జరిమానా : రూ.500

ది సాధారణ ఉల్లంఘన :
- గతంలో జరిమానా : రూ.100
- ప్రస్తుం జరిమానా : రూ.500

ది లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం :
- గతంలో జరిమానా : రూ.500
- ప్రస్తుతం జరిమానా : రూ.2000

ది అథారిటీ రూల్స్ అతిక్రమించడం :
- గతంలో జరిమానా : రూ.500
- ప్రస్తుతం జరిమానా : రూ.2000

ది అతివేగంగా వాహనాలు నడపడం :
- గతంలో జరిమానా : రూ.400
- ప్రస్తుతం జరిమానా : రూ.1000

ది మద్యం సేవించి వాహనాలు నడపడం:
- గతంలో జరిమానా : రూ.2000
- ప్రస్తుతం జరిమానా : రూ.10000

ది ప్రమాదకరంగా వాహనాలు నడపడం:
- గతంలో జరిమానా : రూ.2000
- ప్రస్తుతం జరిమానా : రూ.5000

ది హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం :
- గతంలో జరిమానా : రూ.100
- ప్రస్తుతం జరిమానా : రూ.1000 తో పాటు 3 నెలలకు లైసెన్స్ రద్దు

ది రేసింగ్, హై స్పీడ్ తో వాహనాలు నడపడం:
- గతంలో జరిమానా : రూ.500
- ప్రస్తుతం జరిమానా : రూ.5000

ది సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం:
- గతంలో జరిమానా : రూ.100
- ప్రస్తుతం జరిమానా : రూ.1000

ది ద్విచక్ర వాహనంపై ట్రిపుల్ రైడింగ్ చేయడం
- ప్రస్తుతం జరిమానా : రూ.1200

ది అత్యవసర వాహనాలను నిరోధించడం :
- ప్రస్తుతం జరిమానా : రూ. 10,000

ది ద్విచక్రవాహనాలపై హెవీ లోడ్ :
- గతంలో జరిమానా : రూ.100
- ప్రస్తుతం జరిమానా : రూ.1200 తో పాటు 3 నెలలు లైసెన్స్ రద్దు

ది ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడపడం :
- గతంలో జరిమానా : రూ.1000
- ప్రస్తుతం జరిమానా : రూ.2000

తీన్మార్
తెలుగు దినపత్రిక

## విభజన సమస్యలు కొలిక్కివచ్చేనా....


ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం... ఏపీ, తెలంగాణగా విడిపోయి పదేళ్లు దాటిపోయింది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందింది. ఇప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదు. విభజన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఆస్తుల విభజన, విద్యుత్ బిల్లుల బకాయిలు వంటి అనేక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. విభజన సమస్యల పరిష్కారం అంత సులువు కాదు.తెలుగు రాష్ట్రాల మధ్య పదేళ్లుగా పరిష్కారం కాని సమస్యలే. మొదటి ఐదేళ్లు రాజ్ భవన్ కేంద్రంగా.. గవర్నర్ సమక్షంలో చర్చలు జరిగినా ఒక్క సమస్య పరిష్కరించుకోలేకపోయారు. తర్వాత ఐదేళ్లు అసలు చర్చలే జరగలేదు. పట్టించుకోలేదు. ఇప్పుడు విభజన చట్టానికి పదేళ్లు పూర్తయ్యాయి. ఇప్పుడు ప్రభుత్వాలు మారడంతో విభజన సమస్యలను పరిష్కరించుకోవాలని మరోసారి ప్రయత్నాలు ప్రారంభించాయి. ఉ ఎలాంటి పరిష్కారానికి వచ్చినా ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టడానికి విపక్ష పార్టీలు రెడీగా ఉంటాయి. తెలంగాణ ఆస్తులను ఏపీకి అప్పగించడానికి రేవంత్ రెడ్డి రెడీ అయ్యారని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో విమర్శలు ప్రారంభించేసింది. ఆస్తుల పంపకానికి చట్ట ప్రకారం నిర్ణయం తీసుకున్నా.. ఇలాంటి ప్రచారాల వల్ల రాజకీయంగా నష్టం జరుగుతుందన్న ఉద్దేశంతో ఎలాంటి ముందడుగు వేయలేని పరిస్థితులు ఉన్నాయిఅధికారిక వర్గాల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య చట్టంలోని షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో జాబితా చేసిన వివిధ సంస్థలు, కార్పొరేషన్ల విభజన, అనేక అంశాలపై ఇంకా ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఇంకా పూర్తి కాలేదు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 89 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు తొమ్మిదో షెడ్యూల్‌లో జాబితా చేశారు. చట్టంలోని 10వ షెడ్యూల్‌లో ఏపీ స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఏపీ ఫారెస్ట్ అకాడమీ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ,ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ వంటి 107 శిక్షణా సంస్థలు ఉన్నాయి. రిటైర్డ్ బ్యూరోక్రాట్ షీలా భిడే నేతృత్వంలోని నిపుణుల కమిటీ షెడ్యూల్ 9,10 షెడ్యూల్ సంస్థల విభజనపై సిఫార్సులు చేసినప్పటికీ, ఈ అంశం అపరిష్కృతంగానే ఉంది. విభజన తర్వాత విద్యుత్ సరఫరాకు సంబంధించి బకాయిల చెల్లింపు విషయంలో కూడా రెండు రాష్ట్రాల మధ్య చర్చలు ముందుకు సాగలేదు. అలాగే ప్రభుత్వ ఆధీనంలోని రోడ్డు రవాణా సంస్థ ఆస్తులపై రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు ఒక కొలిక్కి రాలేదు. రాజధాని నగరమైన హైదరాబాద్‌లో ఉన్న ఆర్టీసీ ఆస్తుల్లో వాటా కావాలని ఏపీ కోరిందని, దానికి టీఎస్ఆర్టీసీ నిరాకరించింది. హైదరాబాద్ నగరంలోని ఆర్టీసీ ఆస్తులు తెలంగాణకు చెందినవేనని . తెలంగాణ గడ్డపై ఉన్న ఆస్తుల్లో ఏపీకి వాటా ఎలా ఇస్తారని తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నిస్తోంది. ఈ ఏడాది మార్చి నెలలో కేంద్రం రెండు రాష్ట్రాలకు భూ కేటాయింపులు చేయడంతో ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌పై వివాదం సద్దుమణిగింది. విభజన చట్టం ఆధారంగా 58:42 ప్రకారం రెండు రాష్ట్రాలు భవన్ ఆస్తులు పంచుకున్నాయి. అశోకా రోడ్డుతో పాటు శ్రీమంత్ మావరావు సింధియా మార్గ్ లో కలిపి రెండు రాష్ట్రాలకు ఉమ్మడిగా 19. 733 ఎకరాల భూమి ఉంది. అశోకా రోడ్డులోని 8. 726 ఎకరాల్లో ఏపీ-తెలంగాణ భవన్ ఉంది. ఉమ్మడి భవన్ లో ఏపీ వాటా 4.3885 ఎకరాలు (విలువ రూ. 1,703.6 కోట్లు), తెలంగాణ వాటా 4.3375 ఎకరాలు (రూ. 1,694.4 కోట్లు)గా ఉంది. 0.511 ఎకరాల రోడ్డులో రెండు రాష్ట్రాలకు చెరో 0.2555 ఎకరాలు (రూ. 160 కోట్లు) ఉంది. ప్రస్తుతం తెలంగాణ కింద ఉన్న గోదావరి బ్లాక్ 4.082 ఎకరాలు (రూ. 1,614.40 కోట్లు), నర్సింగ్ హాస్టల్ 3. 367 ఎకరాలు (రూ. 1,318 కోట్లు) ఉంది. ఏపీ కింద ఉన్న శబరి బ్లాక్ 4.133 ఎకరాలు (రూ. 1,623.60 కోట్లు), పటౌడీ హౌస్ లోని 7.640 ఎకరాలు (రూ. 2,394 కోట్లు) ఉంది. శ్రీమంత్ మాధవరావు సింధియా మార్గ్ లో 7.640 ఎకరాల విస్తీర్ణంలోని పటౌడీ హౌస్ వేరుగా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య తుది పరిష్కారం కోసం వేచి చూస్తున్న సమస్యల్లో ఉద్యోగుల బదిలీ అంశం ఇప్పటికీ తేలలేదు. ఏపీకి కేటాయించిన 144మంది తెలంగాణ ఉద్యోగులు ఇంకా అక్కడే పనిచేస్తున్నారు. వారు తమను తెలంగాణకు పంపాలని కోరుతున్నారు.విభజన సమస్యల పరిష్కారానికి పదేళ్లుగా జరిగిన ప్రయత్నాలు అంతంత మాత్రమే. 2014లో తెలంగాణలో బీఆర్ఎస్, ఏపీలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడ్డాయి. ఆస్తుల పంపకానికి అప్పటి గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రాజ్ భవన్ కేంద్రంగా కొన్ని సమావేశాలు జరిగాయి. కానీ గవర్నర్ తెలంగాణ వైపు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఏపీ ప్రభుత్వం ఆరోపిస్తూ దూరం జరిగింది. పరిపాలన అమరావతికి మార్చుకోవడంతో.. సెక్రటేరియట్ లో ఏపీకి కేటాయించిన భవనాలు ఇవ్వాలని కేసీఆర్ ఒత్తిడి చేశారు. దానికి చంద్రబాబు అంగీకరించలేదు. అన్ని సమస్యలూ ఒకే సారి పరిష్కరించుకుందా మన్నారు. తర్వాత ఏపీలో ప్రభుత్వం మారంది. జగన్ సీఎం అయ్యారు. కానీ కేసీఆర్ రెండో సారి సీఎం అయ్యారు. విజయవాడలో జరిగిన జగన్ ప్రమాణ స్వీకార ఉత్సవానికి కేసీఆర్ హాజరయ్యారు. తమ మధ్య బేసిన్లు, బేషజాలు ఉండవని ప్రకటించారు.దీంతో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని అనుకున్నారు. కనీ సెక్రటేరియట్ లో ఏపీకి కేటాయించిన భవనాలను తెలంగాణకు ఇచ్చేశారు జగన్. కానీ ఆ తర్వాత ఒక్క విభజన సమస్యపైనా చర్చ జరగలేదు. రాజకీయంగా కేసీఆర్, జగన్ మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ రాష్ట్ర సమస్యల అంశంపై చర్చించేందుకు ఇరు రాష్ట్రాల సీఎంలు ఆసక్తి చూపలేదు. ఒకరి, రెండు సార్లు సమావేశాలు జరిగినా అవి రాజకీయ కోణంలోనే జరిగాయి .మరి ధైర్యంగా ఇద్దరు నేతలు.. ఓ పరిష్కారానికి వస్తారా లేదా అన్నదే కీలకం. అదే జరిగితే.. ఓ అద్భుతం అనుకోవచ్చు. కానీ ఒక్క సమావేశంతో ఏదీ అవదని.. సానుకూలంగా ఉంటే.. మరికొన్ని సమావేశాల తర్వాత అయినా పరిష్కారం లభిస్తుందన్న ఆశతో ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయనుకోవచ్చు.

## పదోన్నతిపై బదిలీ అయినా సైదా నాయక్ కు ఘన సన్మానం

**- మండల విద్యాధికారి పానుగోత్ చత్రు నాయక్**



గరిడేపల్లి, జూలై 04(తీన్మార్ న్యూస్): గురువారం రోజు గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం గ్రామంలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న గుగులోతు సైదా నాయక్ పదోన్నతి పై పెన్ పహాడ్ మండలం లింగాల గ్రామం హైస్కూల్లో సోషల్ సబ్జెక్టు ఈ భాగంపై పదోన్నతి పై వెళ్లారు అట్టి ప్రధానోపాధ్యాయులకు పరెడ్డిగూడెం తాజా మాజీ సర్పంచ్ వీరం రెడ్డి లక్ష్మీశంబిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి ప్రత్యేకంగా బహుమతి అందజేశారు. గత ఐదేండ్లుగా మా గ్రామ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి మా గ్రామలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలని గ్రామంలో ప్రతి సంవత్సరం బడిబాట నిర్వహించి ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరెందుకు బలోపితం చేశారని అదేవిధంగా గ్రామ దాతల సహకారంతో పాఠశాల పై పెయింటింగ్స్ ఇతర




వస్తువులు పాఠశాల పరిశుభ్రగా ఉంచడంలో భాగంగాగత సంవత్సరం జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతగా కూడా అవార్డు ఇచ్చారని వారి సేవలకు ప్రత్యేకంగా గుర్తు చేశారు. విద్యార్థులకి మా గ్రామ పాఠశాలకి అనేక రకాలుగా సేవలు అందించారని వారి సేవలను కొనియాడారు. సైదా నాయక్ చేసిన పాఠశాల అభివృద్ధి గురించి విద్యార్థుల అభివృద్ధి గురించి గ్రామ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు సహృదయంతో వీడ్కోలు పలికినారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్, సర్వారం సహకార సంఘం చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయురాలు సునీత, స్థానిక నాయకులు మేకల మల్లారెడ్డి, కందుల వెంకట్ రెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ మరియమ్మ, అంగన్వాడీ టీచర్ సురభి సుగుణ, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పునఃప్రారంభమైన అమ్మనబోలు - రామన్నపేట బస్సు


**- నల్ల వెంకట్ రెడ్డి అధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి కి వినతి పత్రం**

**- జిల్లా మంత్రి చోరువతో....స్పందించిన రవాణా శాఖ మంత్రి**

**- బస్సు పునఃప్రారంబించాలని రీజనల్ మేనేజర్ కి ఆదేశాలు జారీ**

**- దన్యవాదాలు తెలిపిన ప్రజలు**







నకిరేకల్ ప్రతినిధి, జూలై 04(తీన్మార్ న్యూస్): గత ఐదు సంవత్సరాల పైగా రాకపోకలు బంద్ అయిన అమ్మనబోలు నుండి రామన్నపేట బస్సు గురువారం నాడు పునఃప్రారంచబడ్డాయి. మండలానికి చివరి గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చే పాఠశాల, కళాశాల విద్యార్థులు, ప్రజలు ఎంతో ఇబ్బంది గా ఉన్నదని కుంకుడుపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నల్ల వెంకట్ రెడ్డి కి విన్నపించగా వెంటనే స్పందించి, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో చర్చించి, ఇక్కడి గ్రామాల ప్రజల సమస్యల పట్ల విన్నపించి, వినతి పత్రం అందజేయడంతో జిల్లా మంత్రి వెంటనే స్పందించి, ప్రజల సమస్య పరిష్కారం దిశగా వెంటనే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో మాట్లాడి చర్చించి, ఇక్కడి ప్రజల సమస్యలపై మంత్రి కి అందజేసిన వినతిపత్రం ను రవాణా శాఖ మంత్రి కి ఫాక్స్ ద్వారా పంపించడంతో మంత్రి వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారులను సమన్వయం చేస్తూ, విషయం పై పూర్తి వివరాలు చర్చింది నల్లగొండ జిల్లా రీజనల్ మేనేజర్(అర్ఎం) కి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి అదేశాలనుసారం గురువారం ఉదయం 7:00గంటల సమయంలో అమ్మనబోలు నుండి బయలుదేరి అమ్మనబోలు, పల్లెపహాడ్, కుంకుడుపాముల, ఎన్నారం, పల్లివాడ, మునిపంపుల, దుబ్బాక మీదుగా రామన్నపేట కి చేరుకుంటుంది. మరల తిరిగి సాయంత్రం 5:00 గంటలకి రామన్నపేట నుండి బయలుదేరి అదే గ్రామాల మీదుగా అమ్మనబోలు కి చేరుకుంటోంది. ప్రజల సమస్యల పట్ల ఆలోచించి చెప్పిన వెంటనే చొరువ తీసుకుని మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల వెంకట్ రెడ్డి కి, ప్రజల సమస్య కి వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేసిన మంత్రులకు ఇరు గ్రామాల ప్రజల ధన్యవాదాలు తెలిపారు. గురువారం మొదటి రోజు బస్సు పునఃప్రారంభం సందర్భంగా ఆర్టీసీ బస్ డ్రైవర్ మరియు కండక్టర్ లకి స్వాగతం పలుకుతూ, నల్ల వెంకట్ రెడ్డి అధ్వర్యంలో వారికి శాలువాతో సత్కరించి చిరు సన్మానం చేశారు.

## అవగాహన రాహిత్యం తోనే నామినేటెడ్ పోస్టుల ప్రస్తావన

**- ప్రజలను పట్టించుకోని, స్పందన, గౌరవం లేని పార్టీ నుండి వెళ్ళిపోతున్నాం**



రాజాపేట, జూలై 04(తీన్మార్ న్యూస్): రాజపేట మండలంలో గొంగిడి దంపతులు చెప్పుకునే అభివృద్ధి పనులు చేయలేకపోగా ప్రజలను నిర్లక్ష్యం చేసి, తమలాంటి ప్రజా నాయకులను గౌరవించకపోగా, కనీసం ఫోన్ చేసినా స్పందించలేదని, అవగాహన రాహిత్యంతో నామినేటెడ్ పోస్టుల గురించి టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని పలువురు నాయకులు ఆరోపించారు. గురువారం రాజపేటలోని గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అడుగడుగునా అవమానం పడ్డ తాము పార్టీ అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించినట్లు ప్రజా సమస్యలను గొంగిడి దంపతుల దృష్టికి తీసుకొచ్చినా పట్టించుకోలేదని అన్నారు. మీడియా సమావేశం నిర్వహించిన టిఆర్ఎస్ నాయకులు గురువింద గింజ సామెతకు సరిపోతారని ఆరోపించారు. రాజపేట మండలంలో జర్నలిస్టులకు ప్లాట్లు,ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదని, దళితులకు దళిత బంధు అమలు చేయలేదని అన్నారు.తామను వరించిన పదవులతో ఎంతో సేవ చేసామని అన్నారు.ఈనెల 7వ తేదీన 500 నుండి 1000 మందితో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వారు చెప్పారు. కొందరు ఏజెంట్ల మాటలతో అసలైన టిఆర్ఎస్ పార్టీ నాయకులను, ప్రజా సేవకులను గొంగిడి దంపతులు పట్టించుకోలేదని విమర్శించారు. మండల అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాము తెలంగాణ ఇచ్చిన, మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ పార్టీలోకి వెళుతున్నట్లు వారు చెప్పారు ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి ప్రవీణ్ కుమార్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి, ఆర్కాల గర్ల్ రెడ్డి, పాండవుల భాను గౌడ్, నకిర్తి కనకరాజు స్వామి, తదితరులున్నారు.

## ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ లకి సన్మానం



రామన్నపేట, జూలై 04(తీన్మార్ న్యూస్): రామన్నపేట ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటిసిలు ఐదు సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా పదవీ విరమణ చేసిన సందర్భంగా వారికి గంగుల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ జమిరొద్దిన్ లు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి, రంగారెడ్డి నల్గొండ మాజీ పాలక సంఘం అధ్యక్షులు గంగుల కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, గోదాస్ పృథ్వీరాజ్, పూస బాల కిషన్, జింకల ప్రభాకర్, మండల కాంగ్రెస్ నాయకులు గుత్త నర్సిరెడ్డి, రాయిని రమేష్, మొహమ్మద్ నాసర్, జల్లా వెంకటేశం, సాల్వేర్ లింగం, మోటే రమేష్, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, లంకల ప్రవీణ్, గురుకు శివ, కోట సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో ఫిర్యాదు చేసిన పెబ్బేరు మండల మాజీ ప్రజా ప్రతినిధులు



పెబ్బేరు, జూలై 04(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో నడిచే సంత మరియు ఇతర సమస్యల మీద తెలంగాణ రాష్ట్ర హైకోర్టు లో పలు అంశాల మీద ఫిర్యాదు చేసిన పెబ్బేరు మండల మాజీ ఎంపీపీ పద్మావతి రమణ మరియు శాగాపూర్ వై గ్రామ తాజా మాజీ సర్పంచ్ రవి కుమార్ యాదవ్ నాయకులు మన్యం నాయుడు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో ప్రధాన అంశాలను ప్రస్తావించారు. అపెబ్బేరు పట్టణంలో నిర్వహించే సంత ప్రత్యక్షంగా పరోక్షంగా చాలా మంది పేద ప్రజలకు ఉపాధినిస్తుంది. పశువులు గొర్రెలు మేకల వ్యాపారులు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కేరళ కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చి పశువులు గొర్రెలు మేకలు వ్యాపారాలు చేస్తూ ఉంటారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అన్ని అంశాలు పూర్తిగా పరిశీలించి ప్రజలకు వ్యాపారులకు న్యాయం జరిగే విధంగా చేయాలని కోరారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మంచాల జడ్పిటిసి మర్రి నిత్యా నిరంజన్ రెడ్డి



మంచాల, జూలై 04(తీన్మార్ న్యూస్): మంచాల మండల పరిధిలోని బండాలేమూర్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు 5 లక్షల రూపాయల తో బండలేమూరు గ్రామపంచాయతీ నుండి కోట్టం సత్యం ఇంటి వరకు నిర్మించే సిసి రోడ్డు పనులను గురువారం రోజు జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్మదా, ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, చంద్రయ్య, కిషన్ నాయక్, ఐలయ్య యాదవ్, కొట్టం సత్యం, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొడుకై తండ్రికి కొరివి పెట్టిన కూతురు



రాజపేట, జూలై 04(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలోని వరిమడ్ల సత్యనారాయణ మృతి చెందగా కూతురు లావణ్య కొరివి పెట్టిన సంఘటన అందరినీ కలచివేసింది. ఒకే కూతురు కావడంతో కొడుకులు ఎవరూ లేకపోవడంతో సత్యనారాయణకు కన్న కూతురు ముందు నడిచింది.

## దీన్ని ఆఫీస్ అంటారా..?



**ఇన్ని రోజులు అధికారులు ఏం చేస్తున్నారు**

**మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఫైర్**

హన్మకొండ, జూలై 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు అయినా తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వరంగల్ ఆఫీస్ దుస్థితి ఇలా ఉంది. ఇండస్ట్రియల్ శాఖ మంత్రిగా నేడు అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. మూడు నెలల్లో ఆఫీస్ మొత్తం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పాత ఫైళ్లను డిజిటలైజేషన్ చేసి, ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఇల్లీగల్ ఎంక్రోచ్మెంట్‌పై న్యాయమైన రిపోర్ట్ తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ రిపోర్ట్‌పై ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవు. మంత్రిగా నేను, అధికారులుగా మీరు ఎలాంటి ఆఫీసు వాతావరణంలో కూర్చొని పని చేస్తున్నామో ప్రతి ఉద్యోగి కూడా అదే వాతావరణంలో కూర్చొని పని చేయాలి. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, టీఐటీఏ అడ్వైజర్ ఈ.వి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

# నీట్, నెట్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు చేపట్టాలి

**నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను రద్దు చేయాలి**

**నష్టపోయిన నీట్, నెట్ అభ్యర్థులకు న్యాయం చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్**

**వామపక్ష విద్యార్థి సంఘాలు విద్యాసంస్థల బంద్ విజయవంతం**



ములుగు, జూలై 04 (తీన్మార్ న్యూస్): కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, యూజీసీ చైర్మన్ మామిడాల జగదీష్ కుమార్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి లను భర్తరఫ్ చేయడంతో పాటు నీట్ పరీక్ష ఫలితాలను తక్షణమే రద్దు చేసి పరీక్షను మళ్ళీ నిర్వహించడంతో పాటు అభ్యర్థులకు సరైన న్యాయం చేయాలని, ప్రవేశ పరీక్షల్లో విఫలమైన ఎన్‌టీఏ ను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న నీట్, యూజీసీ–నెట్ లీకేజీల వ్యవహారాన్ని సీబీఐ చేత కాకుండా సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్రమైన విచారణ చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ , ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నారా దిలీప్ ,యన్, ఎస్ , యు, ఐ జిల్లా అధ్యక్షులు మామిడిషెట్టి కోటి, ఎస్, ఎఫ్, ఐ.జిల్లా కార్యదర్శి తోకల రవి, డి, వై, ఎఫ్, ఐ.జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్,లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్, ఎన్యస్ఎస్యు ఐ,ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ. వామ పక్ష విద్యార్థి, యువజన సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ములుగు జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయంతమైంది. జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల విద్యాసంస్థల తరగతులు బహిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం లో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకో నుద్దేశించి కుమ్మరి సాగర్, నారా దిలీప్, మామిడిషట్టి కోటి,తొకల రవి లు మాట్లాడుతూ నీట్ మరియు యూజీసీ–నెట్ పరీక్ష పేపర్ లీకేజీ ల వల్ల దేశంలో సుమారు 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, నీట్ మరియు నెట్ వంటి ప్రతిష్టాత్మకమైన ప్రవేశ పరీక్షల పేపర్ లీకేజీల ఉదాంతం రోజురోజుకు పెరిగి పెద్దదవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ కేసులో ఇప్పటి వరకు బీహార్ పోలీసులు 14మందిని అరెస్టు చేశారని, అదేవిధంగా మరికొంత మందికి నోటీసులు జారీచేసి సీబీఐ విచారణ అని చేతులు దులుపుకున్నారే తప్ప ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ దర్యాప్తు ఇంతవరకు చేయలేదని మండి పడ్డారు. గత ఏడేళ్లలో బిజెపి పాలిత రాష్ట్రాలలో సుమారు 70 ప్రవేశ, పోటీ పరీక్షల పేపర్స్ లీకేజీ అయ్యాయని, దీనివల్ల 1.7 కోట్ల మంది అభ్యర్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారాయని, మరోవైపు వెలుగులోకి రాని లీకేజీలు ఇంకెన్నో ఉన్నాయని విమర్శించారు. పేపర్ లీకేజీల వల్ల విద్యార్థులకు, నిరుద్యోగ అభ్యర్థులకు పోటీ మరియు ప్రవేశ పరీక్షల పై ఉన్న విశ్వసనీయత, నమ్మకం దెబ్బతింటుందని, నీట్ మరియు నెట్ పేపర్స్ లీకేజి వల్ల నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయమంటే కేంద్ర ప్రభుత్వం తమ తప్పును కప్పి పుచ్చుకోవడం కోసం ది నోటిఫికేషన్ ఆఫ్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ చట్టాన్ని తీసుకొస్తున్నట్టు ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు. తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, యూజీసీ చైర్మన్ మామిడాల జగదీష్ కుమార్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి లను భర్తరఫ్ చేసి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) రద్దు చేయడంతో పాటు నీట్ ప్రవేశ పరీక్షను తిరిగి నిర్వహించాలని, అదేవిధంగా నీట్, యూజీసీ–నెట్ పేపర్ లీకేజి కేసు పై సుప్రీం కోర్టు జడ్జితో సమగ్రమైన దర్యాప్తు జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, ఎన్.టీ.ఏ నిర్వాకం వల్ల నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజ్ కుమార్, వేణు, ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, ముషారఫ్ అశోక్ డి వై ఎఫ్ ఐ నాయకులు సద్దాం హుస్సేన్ యన్ ఎస్ యు ఐ నాయకులు గణేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# స్థలాన్ని అధికారులు స్వాధీనపరుకోడానికి చూస్తున్నట్లు బాధితులు ఆరోపనలు



ఐనవోలు, జూలై 04 (తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని 1163 సర్వేనెంబర్ లోని 34 గుంటల వ్యవసాయ స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నట్లు బాధితులు మజ్జిగ జైపాల్ ఆరోపించారు. వారికి ఐనవోలు మండల కేంద్రంలో వారికి వారసత్వ భూమి 5 ఎకరాల 18 గుంటల వ్యవసాయ భూమి ఉన్నట్లు తెలిపారు. అట్టి భూమిలో 34 గుంటల స్థలాన్ని ప్రభుత్వానికి తన తండ్రి వెంకట నర్సు పేరుపై మొత్తం భూమి ఉండేది. తన తండ్రి మరణానంతరం అట్టి భూమిని తన తల్లి, చెల్లి పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. 2004 సంవత్సర కాలంలో ప్రభుత్వానికి తన తండ్రి విక్రయించినట్లు రెవెన్యూ అధికారులు మాట్లాడుతున్నారు. ఒకవేళ ఆ సమయంలో తన తండ్రి అమ్మినట్లయితే ఆ విషయాన్ని తన కుటుంబ సభ్యులతో ఎందుకు చెప్పలేకపోయా రని వాపోయారు. 2004 సంవత్సరంలో ప్రభుత్వం కొనుగోలు చేస్తే 2023 సంవత్సర కాలం వరకు ఆ భూమి వారి ఆధీనంలోనే ఉందన్నారు. ఇప్పటివరకు క్రమం తప్పకుండా ఆ భూమిలో వ్యవసాయం చేస్తానే ఉన్నామని తెలుపుతున్నారు. హఠాత్తుగా రెవెన్యూ అధికారులు తమ కుటుంబ సభ్యులు లేని సమయంలో వ్యవసాయ స్థలం వద్దకు వెళ్లి వేసిన పంటను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.



ఇళ్ల స్థలాల కోసం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా కొనుగోలు చేసినట్లయితే మండల కేంద్రంలో మొత్తం 15 ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు అధికారులు తెలుపుతున్నట్లు వివరించారు. అలాంటప్పుడు 34 గుంటలు తమ స్థలాన్ని ఖాళీగా వదిలేసి, మిగతా స్థలం ఎక్కడుందన్న విషయం అధికారులు ఎందుకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ ఆ స్థలంలో ఇళ్ల నిర్మాణాలు చేపడితే, తమ ఆధీనంలో ఉన్న 34 గుంటల స్థలంలో ఇళ్ల నిర్మానాలు ఎందుకు చేపట్టలేదంటున్నారు. గత రెండు మూడు నెలలుగా రాజకీయ ప్రభావం కారణంగా అధికారులు ఈ సమస్యను లేవనెత్తారని ఆరోపించారు. ఈ సంఘటనపై చర్చ మొదలైనప్పుడే తాను న్యాయం కోసం వరంగల్ జిల్లా కోర్టును ఆశ్రయించినట్లు వివరించారు. కోర్టు ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొచ్చిన తర్వాత కోర్టు ద్వారా న్యాయాన్ని నిర్ణయించుకోవాల్సిన సందర్భంలో ఎవరూ లేని సమయం చూసి వేసిన పంటను తొలగించి చట్టాన్ని అతిక్రమించిన విధంగా ఎమ్మార్వో వ్యవహరించడం పట్ల తమ కుటుంబ సభ్యులంతా మనస్థాపానికి లోనవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. 2004లో తమ 34 గుంటల వ్యవసాయ స్థలాన్ని కొనుగోలు చేసిన రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు ప్రభుత్వ భూమిగా ఎందుకు పరిగణంలోకి తీసుకోలేకపోయారు, రికార్డు పరంగా వారి వారసత్వ భూమిని తొలగించి ప్రభుత్వ స్థలంగా ఎందుకు రికార్డులోకి ఎంట్రీ చేయలేదన్నారు. దాదాపు 22 సంవత్సరాల తర్వాత ప్రస్తుతం వేసిన పంటను తొలగించి స్వాధీనం చేసుకోవాల్సిన అత్యవసరమైన పరిస్థితి ఎందుకు వచ్చిందన్నారు. అయినవోలు మండల కేంద్రంలో ఇటీవల పార్టీ పరమైన రాజకీయాలకు అధికారులు లోబడి పని చేయడం పట్ల ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ ఉన్నత అధకారిగా విధులు నిర్వర్తిస్తున్న ఎమ్మార్వో ప్రజల కోసం కాకుండా రాజకీయ నాయకుల కోసం పనిచేస్తున్నట్లు వారు భావిస్తున్నారు. మండల పరిధిలో తమ కుటుంబానికి జరుగుతున్న అన్యాయాన్ని గమనించి గ్రామస్తులు సానుభూతి తెలుపుతున్నట్లు వివరించారు. ఈ క్రమంలో మనస్థాపానికి లోనై తన కుటుంబ సభ్యులు ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం ఏర్పడిన రెవెన్యూ అధికారులే దానికి పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని వెల్లడించారు.

# మంచాల మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జడ్పిటిసి





మంచాల, జూలై 04(తీన్మార్ న్యూస్): మంచాల మండల కేంద్రంలో నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్ గా తీర్చిదిద్దడానికి అంగన్వాడీ టీచర్స్ కు శిక్షణ ఇవ్వడంలో భాగంగా సిడిపిఓ శాంతి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. స్పెషలాఫీసర్ సుభాషిని,ఎంపీడీవో బాల శంకర్, అగ్రి కల్చర్ ఆఫీసర్ జ్యోతి శ్రీ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ ని గ్రూపులుగా విభజించి సమగ్ర అభివృద్ధి పిల్లలను చేర్చుకునే విధానము అంగన్వాడి స్కూలు వాతావరణంలో ఏ విధంగా ఉండాలి అనే అంశాలపై క్లాసులు నిర్వహించారు. పూర్తి శిక్షణ పొందిన టీచర్స్ తో ప్రీ స్కూల్ కార్యక్రమాలు నిర్వహిస్తామని స్కూల్ పిల్లలకు యూనిఫామ్ కూడా అందజేస్తామని తెలిపారు. ఎలాంటి ఖర్చు లేకుండా అంగన్వాడీ కేంద్రంలో మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు చేర్పించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం జడ్పిటిసి తన సొంత నిధులతో మండలంలోని 48 అంగన్వాడి సెంటర్స్ కు ఐదు లీటర్స్ ప్రెజర్ కుక్కర్ లను అందించారు.అనంతరం మంచాల మండల జడ్పిటిసిగా ఐదు సంవత్సరాల పదవి కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా అంగన్వాడీ టీచర్స్, సూపర్వైజర్స్,ట్రైనర్స్ జెడ్పిటిసి ని ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సూపర్వైజర్లు సత్యమ్మ, తులసి, సరళ మండలంలోని అన్ని సెంటర్ల టీచర్స్ పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో తెలంగాణ సమాజం ముందుకు సాగాలి

**– బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్**



రాజాపేట, జూలై 04(తీన్మార్ న్యూస్): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం రాజపేట మండల కేంద్రంలోని గాంధీ కూడలిలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వర్ధంతి సభకు కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి సుధాకర్ అధ్యక్షత వహించగా రాష్ట్రబిసి సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, దొడ్డి కొమరయ్య సాగించిన పోరాటం అజరామమైంద న్నారు. తెలంగాణ సమాజం ఆ మహనీయుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జనగామ జిల్లాకు దొడ్డి కొమర య్య పేరును నామకరణం చేయాలని,ఆ మహనీయుని పేరున హైదరాబాద్ కేంద్రంగా స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం నేతలు బింగి కరుణాకర్, రేగు సిద్ధులు, పుప్పాల నర్సయ్య, గవ్వల సిద్దేశ్వర్, కాకల్ల ఉపేందర్, మాయ మాయ కోటి రాజు, భాల్ద శ్రీకాంత్, దయ్యాల శ్రీనివాస్, మంగ కృష్ణ, పుప్పాల నరేష్, అఖిలపక్ష నేతలు ఊట్కూరి అశోక్ గౌడ్, నెమిల మహేందర్ గౌడ్, మేక రమేష్, మాడిశెట్టి కనకయ్య, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బీసీ ఏ లోకి మార్చాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్**




హైదరాబాద్, జూలై 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసన మండలి డిప్యూటీ ఛైర్మెన్ డా. బండా ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ అధ్యక్షతన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ముదిరాజుల బీసీ ఏ అంశం కోర్టు పరిధినుండి ప్రభుత్వం బీసీ కమిషన్ ద్వారా చర్చించి ప్రభుత్వమే మార్చుకోవచ్చు అని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ఆదేశాలను ఇవ్వడం జరిగినది కావున మా చిరకాల వాంచ అయిన బీసీ (ఏ) మార్పును రాష్ట్ర ప్రభుత్వం పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విదముగా వెంటనే చర్యలు చేపట్టాలని, అలాగే ముదిరాజు బిడ్డ వాకిటి శ్రీహరికి మంత్రి పదవి కేటాయించాలని, జనాభా దమాషా ప్రకారం 3ఎంమ్మెల్సీలు 10,కార్పొరేషన్ ఛైర్మెన్లు, కేటాయించాలని దయనీయ స్థితిలో ఉన్న ముదిరాజ్ జాతిని అన్ని విధాల ఆదుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని మీడియా ముఖంగా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కృపాసాగర్ ముదిరాజ్, యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు పండుగ బాలు ముదిరాజ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దమ్మీగారి కనుకయ్య ముదిరాజ్, బొక్క శ్రీను ముదిరాజ్, చెరుకు సాంబరాజు ముదిరాజ్, వాతపు బుమయ్య ముదిరాజ్ , దండు ప్రసాద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# దళితరత్న అవార్డు గ్రహీత నర్సయ్యమాదిగకు ఘన సన్మానం

**జాతీయ స్థాయిలో దళితరత్న అవార్డు రావడం అరుదైనగౌరవం**



గోవిందరావుపేట, జూలై 04 (తీన్మార్ న్యూస్): గోవిందరావుపేట మండల కేంద్రంలో జన్మించిన నెమలి నర్సయ్యమాదిగ కు దళిత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫిలాసఫీ అవార్డు రావడం ములుగు జిల్లాతో గోవిందరావుపేట గ్రామానికి గౌరవం దక్కిందని నెమలి నర్సయ్యమాదిగ హర్షం వ్యక్తం చేశారు. దళితరత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ గత నెల 25న భారత ప్రభుత్వం మహారాష్ట్ర రాష్ట్రంలో పూణే పట్టణంలో జోహార్ లాల్ నెహ్రూ ఆడిటోరియంలో జరిగిన నాలుగవ కాన్ఫరెన్స్ లో అవార్డు ప్రధానం చేయడం జరిగింది ఇట్టి అవార్డు సుప్రీంకోర్టు అదనపు న్యాయమూర్తి గోయెల్ మహారాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ కార్యదర్శి ప్రకాష్ ఐఏఎస్, పూనే పట్టణం పార్లమెంటు సభ్యులు రవీందర్ కోరేగావ్ ల చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య మాదిగ.గ్రామ మాదిగ కుల పెద్ద జన్ను సూరయ్య మాదిగ హర్షం.వ్యక్తం చేశారు. MRPS మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మంద కృష్ణమాదిగ నేతృత్వంలో మన ఉభయ తెలుగు రాష్టాలలో మరియు మన పొరుగు రాష్ట్రాలలో గత 30 సంవత్సరాలుగా ఎన్నో రూపాలుగా వివిధ కార్యాచరణను అమలు చేస్తూ ములుగు జిల్లాలో అంబేద్కర్ భవనాల కోసం పోరాటాలు చేసి 14 అంబేద్కర్ భవన్ లు మంజూరు చేయించి అందులో కొన్ని అంబేద్కర్ భవన్ లు నిర్మాణాలు చేయించిన చరిత్ర నర్సయ్యమాదిగదే. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం వికలాంగుల హక్కుల పోరాటాలపై మందకృష్ణ మాదిగ ఆదేశాలతో ఎన్నో బహిరంగ సభ లు విజయ వంతంలో నెమలి నర్సయ్యమాదిగ అందే వేసిన చెయ్యి, పోరాటాల కార్యాచరణతో ఉద్యమాలు చేయడంలో నర్సయ్యమాదిగ దిట్ట అని గ్రామ మాదిగ కుల పెద్ద న్ను సూరయ్యమాదిగ పేర్కొన్నారు. కార్యక్రమంలో MRPS, MSP మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి రమేష్ మాదిగ, స్థానిక ఎంపీటీసీ గోపి దాసు ఏడుకొండలు మాదిగ. సన్న గుండ్ల వెంకటేశ్వర్లు ( మైత్రి)మాదిగ. నెమలి బాలకృష్ణ మాదిగ. జన్ను కర్ణాకర్ మాదిగ. సింగపురం కృష్ణ మాదిగ. కొత్త పెల్లి నరేష్ మాదిగ. దళిత నాయకులు డొంక చిన్నిమాదిగ,లి కొత్తపెల్లి నరసయ్య మాదిగ. కుల పెద్దలు గోపిదాస్ చిన్న సారయ్యమాదిగ, కోగీల సాంబయ్యమాదిగ,జన్ను సాంబయ్య మాదిగ. సన్న గుండ్ల నాగేశ్వరరావు మాదిగ. గుండె కొమురయ్య మాదిగ. కట్ల ఐలయ్య మాదిగ. జన్ను రమేష్ మాదిగ. మహిళా నాయకురాళ్ళు కట్ల ప్రమీలక్క మునగాల నీలక. గోపీదాస్ లక్ష్మక్క వజ్రక్క, జంగిడి నాగమణి ఈర్ల బారతక్క. యాదక్క. పీడమర్తి లక్ష్మి. బొడ్డు రాజమ్మ. మల్యాల పద్మ. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు ప్రభుత్వ భూమి పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సారంగపల్లిలో కేంద్రీయ విశ్వ విద్యాలయ స్థల పరిశీలన**



ములుగు, జూలై 04 (తీన్మార్ న్యూస్):: ములుగు జిల్లా అభివృద్ధి పనులకు అవసరమైన భూమి పర్శిలించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ములుగు మండలంలోని జగన్నపేట గ్రామ పంచాయితీ పరిధిలోని సారంగపల్లి లో కేంద్రీయ విశ్వ విద్యాలయం కొరకు 6 ఎకరాల స్థల పరిశీలన చేశారు. అనంతరం కలెక్టర్ చిన్న గుంటూరు పల్లిలో సమీకృత గురుకులాల విద్యా సంస్థల ఏర్పాటు కోసం అవసరమైన 20 ఎకరాల స్థల పరిశీలన చేశారు. అనంతరం ఇంచర్ల లో ఫుడ్ ప్రాసేసింగ్ జోన్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఆర్ ఐ విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మేలుకో..

# మంచి రకం ఎన్నుకో అధిక దిగుబడి దన్నుకో

### పలిమెల మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్

పలిమెల, జూలై 04 (తీన్మార్ న్యూస్): వానాకాలం నార్లు పోసే సమయం ఆసన్నమయినది కావున రైతులు మంచి లక్షణాలు వున్న రకాన్ని ఎన్నుకొని అధిక దిగుబడులు సాధించాలని పలిమెల మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ తెలిపారు. తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయాల నుండి విడుదలైన రకాల గుణ గణాలను వివరించారు.

**దీర్ఘ కాలిక రకాలు:**

వీటి పంట కాలం 150 నుండి 155 రోజుల పంట కాలం వుంటుంది, ఇట్టి రకాలను జూన్ చివరి లోపు నారు పోసుకోవాలి, ఆలస్యం అయితే ఉల్లి కోడు, చలి ప్రబ్రావం దిగుబడి తగ్గే అవకాశం ఎక్కువ గా వుంటుంది. ఇందులో ముఖ్యంగా డబ్ల్యూజీఎల్ 44 (సిద్ధి) ఈ రకం 140 నుండి 145 రోజుల పంట కాలం కలిగి వుండి, సన్న గింజ రకం, ఉల్లికోడును సమర్థవంతంగా తట్టుకుంటుంది, అన్నం నాణ్యత బాగుంటుంది.



బీపీటీ 5204 సాంబ మసూరి, ఈ రకం 145 నుండి 150 రోజుల పంట కాలం వుంటుంది, సన్న గింజ రకం, తక్కువ నత్రజని వాడాలి, చేను మీద పడిపోదు, గింజ రాలిక వుండదు, అన్నం నాణ్యత చాలా బాగుంటుంది.

**ఎంటీయూ 1061 ఇంద్ర:**

ఈ రకం 155 నుండి 160 రోజుల పంట కాలం వుంది, మధ్యస్థ సన్న గింజ రకం, సుడి దోమను సమర్థవంతంగా తట్టుకుంటుంది, గింజ రాలికవుండదు, చౌడు నెలలో కూడా మంచి దిగుబడి ఇస్తుంది, మంచి మిల్లింగ్ శాతం కలిగి వుంటుంది. ఈ రకం లోతట్టు ప్రాంతాలకు మిక్కిలి అనుకూలం.

**ఎంటీయు 1064 అమర:**

ఈ రకం 150 రోజుల పంట కాలం వుంది,మధ్యస్థ సన్నం, పొట్టి గింజ రకం, గింజ బంగారు వర్ణంలో వుంటుంది, చేను మీద పడిపోకుండా వుండి సుడి దోమ ను సమర్థవంతంగా తట్టుకుంటుంది, ఈ రకం లోతట్టు ప్రాంతాలకు అనుకూలమైన రకం.

**ఎంటీయు 7029 స్వర్ణ:**

ఈ రకం 150 రోజుల పంట కాలం వుంటుంది, తక్కువ నత్రజని తో మంచి దిగుబడి ఇస్తుంది, మధ్యస్థ పొట్టి దొడ్డు గింజ రకం, గింజ బంగారు వర్ణం లో వుంటుంది, బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ను సమర్థవంతంగా గా తట్టుకుంటుంది.

ఎంటీయు 1262 మరుటేరు మసూరి: ఈ రకం 155 రోజుల పంట కాలం వుంటుంది. గింజ మిక్కిలి సన్నం గా వుండి మంచి దిగుబడి ఇచ్చే రకం, చేను మీద పడి పోకుండా వుండి, సుడి దోమ ను బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ను సమర్థవంతంగా తట్టుకునే రకం.

ఎంటీయు 1271: ఈ మధ్య కాలంలో ప్రాచుర్యం లో కి వచ్చిన






సన్న పొడవు గింజ రకం, 155 రోజుల పంట కాలం వుంది చేను మీద పడిపోకుండా వుంటుంది, లోతట్టు ప్రాంతాలకు ఇది అనుకూలమైన రకం.

**మధ్య కాలిక రకాలు:**

ఈ రకాలు 135 నుండి 140 రోజుల పంట కాలం కలిగి వుంటాయి,జూలై మొదటి వారం నుండి జూలై 15 వరకు నార్లు పొసుకోవచ్చు.

**ఎంటీయు 1001 విజేత:**

మన రాష్ట్రంలో అధిక విస్తీర్ణం లో సాగు అయ్యే రకం దొడ్డు పొట్టి గింజ రకం, 135 రోజుల పంట కాలం కలిగి వుంటుంది. అగ్గి తెలుగు, సుడి దోమ ను సమర్థవంతంగా తట్టుకుని అధిక దిగుబడి ఇచ్చే రకం, కానీ ఈ రకం గత సంవత్సరం వానాకాలం కంకి నల్లి అధికం గా ఆశించింది.

**జేజీఎల్ 24423 (జగిత్యాల వరి రకం -1 ):**

ఈ రకం 135 రోజుల పంట కాలం వుండి, చౌడు నెలలో కూడా మంచి దిగుబడి ఇచ్చే రకం, ఆలస్యం గా కోతలు కోసిన చేను మీద పడిపోకుండా, గింజ రాలకుండా, సుడి దోమ ను అన్ని తెగుళ్లను సమర్థవంతంగా తట్టుకుని ఎకరానికి 28 నుండి 30 క్వింటాళ్ల దిగుబడి ఇచ్చే రకం.

**డబ్ల్యూజీఎల్ 915 వరంగల్ వరి రకం - 1 :**

ఈ రకం 135 రోజుల పంట కాలం వుండి లావు దొడ్డు గింజ రకం, ఈ రకం బియ్యం ను ఎక్కువ గా పేలాలు, అటుకుల తయారీలో వాడతారు, ఇ రకం పంట ఎత్తు గా పెరిగి కాండం దృఢంగా వుండడం, వలన చేను మీద పడిపోదు, ఈ రకానికి పిలక శాతం తక్కువ కావున నాట్లు దగ్గర దగ్గర గా వేసుకొని అధిక దిగుబడులు పొందవచ్చును.

ఎంటీయు 1075 ( పుష్యమి ): ఈ రకం 135 రోజుల పంట కాలం కలిగి వుండి, పొడవు లావు గింజ రకం, చేను మీద పడిపోకుండా, సుడి దోమ ను సమర్థవంతంగా తట్టుకుంటుంది.

**ఆర్ఎన్ఆర్ 11718:**

ఈ రకం 135 రోజుల పంట కాలం కలిగి వుంది, మధ్యస్థ సన్న పొట్టి గింజ రకం, చౌడు నేలలకు ఈ రకం మిక్కిలి అనుకూలం, తెగుళ్లను సర్దవంతంగా తట్టుకునే రకం.

ఎంటీయు 1224 ఈ రకం బీపీటీ 5204 గింజ నాణ్యత కలిగి, చేను మెద పడిపోకుండా పొట్టిగా వుండి, అగ్గి తెగులు దోమను తట్టుకుని అధిక దిగుబడి ఇచ్చే రకం.

ఎంటీయు 1282: ఈ రకం ఈ మధ్య కాలంలో తెలుగు రాష్ట్రాలలో ప్రాచుర్యం పొందిన రకం, సన్న పొట్టిగింజ రకం m, 135 రోజుల పంట కాలం కలిగి తెగుళ్లను తట్టుకునే సన్నగింజ రకం.

ఆర్ఎన్ఆర్ 28361: ఈ రకాన్ని రాజేంద్రనగర్ వరి పరిశోధనా స్థానం నుండి గత సంవస్సరం విడుదలయిన రకం, గింజ ఎంటీయు 1010 మాదిరిగా వుంది 135 రోజుల పంటకాలం కలిగిన రకం,దోమ అగ్గి తెగులు తట్టుకుని దిగుబడి 30నుండి 32క్వింటాళ్ల వరకు ఇచ్చే రకం.

**స్వల్ప కాలిక రకాలు:**

ఈ రకాల పంట కాలం 115 నుండి 125 రోజులు వుంటుంది, ఇట్టి



రకాలు జూలై 15 నుండి చివరి వారం వరకు నారు పోసుకోవచ్చు, కావున స్వల్ప కాలిక రకాల సాగు ఎంచుకొన్నపుడు, నెలలో పచ్చి రొట్ట ఎరువులు వేసుకొని నేల సారం పెంచుకునే అవకాశం వుంటుంది, స్వల్ప కాలిక రకాలలో ముఖ్యం గా

కేఎన్ఎం 118 (కూనారం సన్నాలు):

ఈ రకం 120 రోజుల పంట కాలం వుండి, గింజ సన్నం గా పొడవు వుంటుంది, సుడి దోమ అగ్గి తెలుగు కొంత వరకు తట్టుకుంటుంది. దిగుబడి ఎకరానికి 28 -32 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది.

కేఎన్ఎం 1638 (కూనారం వరి 2):

ఈ రకాన్ని తెలంగాణలో బీపీటీ 5204 సాంబ మాసూరి కి ప్రత్యామ్నయంగా చేసిన స్వల్ప కాలిక సన్న గింజ రకం, గింజ రాలకుండా ఉల్లి కోడు, అగ్గి తెగులు ను సమర్థవంతంగా




తట్టుకుంటుంది, అన్నం నాణ్యత బాగుంటుంది.

ఎంటీయు 1010 (కాటన్ దొర సన్నాలు): ఈ రకం 120 రోజుల పంట కాలం వుండి, గింజ సన్నం గా పొడవు వుంటుంది, సుడి దోమ అగ్గి తెలుగు కొంత వరకు తట్టుకుంటుంది, కానీ కోత సమయం లో గింజ రాలే గుణం కలిగి వుంటుంది.

ఆర్ఎన్ఆర్ 15048 (తెలంగాణ సొన):

ఈ రకం 120 రోజుల పంట కాలం వుండి మిక్కిలి సన్న గింజ రకం, ఇ రకాన్ని జూలై చివరి వారంలో మాత్రమే నార్లు పోస్తే మాత్రమే పంట కాలం 120 వుండి, చేను మీద పడిపోకుండా అధిక దిగుబడి ఇస్తుంది, అగ్గి తెలుగు ను తట్టుకుంటుంది.

కేఎన్ఎం 733: ఈ రకం సన్న పొడవు గింజ రకం, పంట కాలం 125 రోజులు వుంది అధిక దిగుబడినిచ్చే రకం, మన రాష్ట్రం లో కంటే బయట రాష్ట్రం ఈ రకానికి మంచి డిమాండ్ వున్నది.

జేజీఎల్ 27356 మరియు ఆర్ఎన్ఆర్ 31479: ఈ రెండు రకాలు మిక్కిలి సన్న గింజ రకాలు , జై శ్రీరామ్ కంటే సన్న గింజ కలిగి, ఉల్లి కొడు, అగ్గి తెలుగు, దోమ పోటు ను సమర్థ వంతంగా తట్టుకుని ఎకరానికి 28 క్వింటాళ్ల వరకు దిగుబడినిచ్చే రకాలు.

కాబట్టి రైతు సోదరులు ప్రాంతాన్ని బట్టి, అభిరుచిని బట్టి రకాల ఎంపిక చేసుకుని అధిక దిగుబడి సాధించాలని ముంజ మహేష్ యాదవ్ మండల వ్యవసాయ అధికారి పలిమెల కోరారు.

## వానలు కురవాలని గిరిజన రైతుల ప్రత్యేక పూజలు



రాజాపేట, జూలై 04(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, పుట్టగూడెం తండాలో పెద్దబావి మైసమ్మ తల్లికి వర్షాలు పడాలని రైతులు కలిసి అమ్మవారికి మేకపోతు అర్పణ చేస్తూ గురువారం పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో పూజారిగా మాలోతు రెడ్యానాయక్, గ్రామ పెద్దమనిషి భుక్య లచ్చునాయక్, గ్రామస్తులు విట్టల్ నాయక్, మూడవత్ లక్ష్మణ్ నాయక్, మాడోత్తు లక్ష్మణ్ నాయక్, మన్యా నాయక్, రాంజీ నాయక్, మంచ నాయక్, రమేష్ నాయక్, నరసింహ నాయక్, భంగి నాయక్, హీరాలాల్ నాయక్, చందు నాయక్, రతన్ నాయక్, మోహన్, రావుజ బన్నీ, మిట్యా నాయక్ అరుణ్ నాయక్, నవీన్ నాయక్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గట్టమ్మ ఏకో పార్క్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ములుగు, జూలై 04 (తీన్మార్ న్యూస్): గురువారం ఎర్రి గట్టమ్మ వద్ద 63 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న గట్టమ్మ ఏకో పార్క్ లో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏకో పార్క్ పనుల వివరాలను, వన మహోత్సవం కార్యక్రమంలో పార్క్ లో ఒకే రోజు 10 వేల మొక్కలను నాటే కార్యక్రమ వివరాలను, ప్లాంటేషన్ వివరాలను తదితర అంశాలను జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారికి పక్కనే ఉన్న ఘట్టమ ఎకో పార్క్ పనులను వేగవంతం చేయాలని ప్రజాదరణ పొందే విధంగా సుందరికరించాలని అన్నారు. వనమహోత్సవం కింద నాటే ప్రతి మొక్క బతకాటని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, మొక్కలు నాటేందుకు సరైన స్థలాలను ఎంపిక చేయాలని, గుంతల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే మొక్కల ఎంపిక, భూమి సిద్ధం, మొక్క ఎంపికతో పాటు, ఎరువు వేయడం, మొక్కలు నాటిన తర్వాత వాటికి నీటిని పోయడం, సంరక్షించడం, వాచర్ ఏర్పాటు, మొక్కల సంరక్షణ వంటి వాటిపట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం పై, అలాగే మొక్కల సంరక్షణ విషయమై అందరికీ అవగాహన ఉండాలన్నారు. ఎక్కడ అటవీ భూములు అన్యాక్రాంతం కావడానికి అవకాశం ఇవ్వకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనా... ప్రతీకార పాలన...

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

### ఇటుక పెళ్ళ కదిపిన గాంధీభవన్ కూలుతది జాగ్రత్త అంటూ.. హెచ్చరించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



హన్మకొండ, జూలై 04 (తీన్మార్ న్యూస్): గత ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనా అని చెప్పి,ప్రతీకార పాలన తీర్చుకుంటుందని ప్రభుత్వ మాజీ చీప్ విప్,బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర వినయ్ భాస్కర్ అన్నారు.బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లాకార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకతను కూడగట్టుకుందని అన్నారు.హామీలు నెరవేర్చుకుంటే నిడదీస్తున్నటువంటి బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులపై కేసులు పెడుతున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ శాంతి భద్రతలకు కూడా కాపాడలేని నిస్సాయస్థితిలో ప్రస్తుత ప్రభుత్వం ఉందన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా నీళ్లు,నిధులు, నియామకాలు అనేటువంటి నినాదంతో అనేక ఉద్యమాలు చేసిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని, పదేళ్లలో బ్రహ్మాండంగా రైతాంగానికి సకాలంలో ఎరువులు, రైతుబంధు, రైతు బీమా ను అందించామని రుణమాఫీ కూడా చేశామని ఈ సందర్భంగా తెలిపారు.వారు ఇచ్చినటువంటి హామీల్లో రుణమాఫీ హామీని అమలు చేయలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు తర్జనభజన పడుతున్నారని అన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు కూడా ఇవ్వలేదని, సీఎంఆర్ఎఫ్ ఇవ్వలేని దుస్థితిలో ఉందని అన్నారు. కాలయాపన చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నెల మేడిగడ్డ కృంగిపోయిందని,మరొక నెల విద్యుత్ అవినీతి అని, మరొక నెల టెలిఫోన్ టాపింగ్ అని తాత్సరం చేస్తున్నారని అన్నారు. ప్రజల పక్షాన కొట్లాడలని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కెసిఆర్ ప్రభుత్వము జిల్లా పార్టీ కార్యాలయాలకు స్థలాలను కేటాయించిందని అన్నారు. మిగతా పార్టీలకు ఏ విధంగానైతే స్థలాలను కేటాయించిందో బి ఆర్ ఎస్ పార్టీకి కూడా అదే విధంగా కేటాయించిందని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ వ్యాప్తంగా అవినీతి, అసత్య ఆరోపణలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.సర్వేనెంబర్ 1066 లో ఒక ఎకరం భూమిని బి ఆర్ ఎస్ పార్టీ రూ. 4,84,000 కు కొనుగోలు చేసి పార్టీ కార్యాక్రమాలకు, పార్టీ కార్యకలాపాలకు వాడుతుందని అన్నారు. కాంగ్రెస్ స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయం పై మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ కు జిల్లా పార్టీ కార్యాలయాలనికి కేటాయించిన భూమిని క్యాన్సిలేషన్ చేయాలని వినతి పత్రాన్ని అందజేశారని అన్నారు. వారు పంపినటువంటి నోటీసులకు వివరణతో కూడిన సమాధానాన్ని బుధవారం రోజున డిప్యూటీ కమిషనర్ కు అందించామని తెలిపారు.అన్ని పార్టీలకు కార్యాలయాలకు ప్రభుత్వమే భూములను కేటాయిస్తుందని,అలాగే హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి కూడా మున్సిపాలిటీ స్థలాన్ని కేటాయించిందని వారు పార్టీ కార్యకలాపాలకు వాడకుండా ఆంధ్ర బ్యాంకుకు కిరాయి ఇచ్చారని అన్నారు. 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా,2009 నుండి 2024 వరకు పని చేశానని వేరే పార్టీ నాయకుల పైన ప్రతీకార చర్యలు తీసుకోలేదని, అన్ని పార్టీల నాయకుల వ్యక్తిగత సమస్యలు, వారికి అనారోగ్యం సమస్యలు ఏర్పడినప్పుడు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా కూడా సహాయ సహకారాలు అందించాలని అన్నారు. కరోనా విపత్కర కష్ట కాలంలో రెమిడీ స్పేర్ ఇంజక్షన్ కూడా వారికి అందజేయడం జరిగిందని అన్నారు. ఎలక్షన్లు వచ్చినప్పుడు మాత్రమే పార్టీలని తర్వాత ప్రజలందరూ సమానమేనన్న దాస్యం వినయ్ భాస్కర్ తనకంటే ముందుగా ముందు పని చేసినటువంటి ఎమ్మెల్యేలు ప్రజా సమస్యల పైన తన యొక్క సలహాలు సూచనలు తీసుకునేవారని,30 ఏళ్ల రాజకీయ జీవితంలో కక్షపూరితంగా వ్యవహరించలేదని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము బిఆర్ఎస్ పార్టీ శ్రేణులపైన, నాపైన వ్యక్తిగతంగా విమర్శలు చేస్తూ అక్రమ కేసులు పెడుతూ భయందోలనాలకు గురి చేస్తున్నారని అన్నారు.శ్రేణుల జోలికి వస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఆరు నెలలు గడిచినా కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు నయా పైసా నిధులు కూడా తీసుకురాకుండా కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చినటువంటి నిధులతోనే కార్యక్రమాలు చేపడుతున్నాడని అన్నారు. మా పార్టీ జోలికి,కార్యాలయానికి జోలికి వస్తే ప్రజలే అడ్డుకుంటారని అన్నారు.పార్టీ కార్యాలయాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు.నిరుద్యోగుల యువకులకు జాబ్ క్యాలెండర్ను, 6 గ్యారెంటీ లు అమలు చేసే విధంగా,ప్రజలు నచ్చే విధంగా, ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన సాగించాలని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయాన్ని కూల్చే కుట్ర చేస్తున్నారని, హనుమకొండ కార్యాలయం జోలికి రావద్దు అని

టార్గెట్ కావొద్దు అని అన్నారు. గాంధీభవన్ కానీ, సిపిఐ,సిపిఎం, టిడిపి ఇతర పార్టీల కార్యాలయాలకు భూమిని కేసీఆర్ గారు రాకముందే కేటాయించారని అన్నారు. ఖాదీ బోర్డు కు కేటాయించినటువంటి భూమి కూడా ప్రభుత్వ భూమి అని అన్నారు.పార్టీ కార్యాలయంలో ఇటుక పెళ్ల కదిపిన,గాంధీభవన్ కూల్తాదని హెచ్చరించారు. పార్టీ కార్యాలయాలు కట్టుకోవడానికి జీవోను అప్పుడున్నటువంటి నామినల్ రేట్ ప్రకారము ఇవ్వడం జరిగిందని,ఉమ్మడి రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి బోయినపల్లి మెయిన్ రోడ్ లో 10 ఎకరాల భూమిని రాజీవ్ గాంధీ నాలెడ్జ్ సెంటర్ కు కేటాయించారని,అది కూడా అదే జీవోను అనుసరించి కేటాయించారని అన్నారు. తను కాంగ్రెస్ లో ఉన్నప్పుడు ఇప్పుడు ఉన్నటువంటి నాయకులు చాలామంది లేరని,జిల్లా పార్టీ కార్యాలయం కూడా మున్సిపాలిటీ కి చెందినటువంటి భూమిలోనే దగ్గరుండి కట్టించడం జరిగిందని గుర్తు చేశారు.జీవోలను అనుసరించి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాలకు భూమిలను కేటాయించారని, వాటి జోలికి వస్తే జాగ్రత్త అని అన్నారు.పార్టీ కార్యలయాలను టచ్ చేస్తే,మీ పార్టీ కార్యాలయాలను కూడా టచ్ చేయాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి జిల్లా పార్టీ కార్యాలయాన్ని ఆంధ్ర బ్యాంకుకు ఏ విధంగా మీరు కిరాయికి ఇస్తారో తెలపాలని, కరీంనగర్ కాంగ్రెస్ జిల్లా ఆఫీసును పెళ్లిళ్లకు కిరాయి కి ఇస్తున్నారని, ఖమ్మంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కమర్షియల్ గా వాడుకుంటున్నారని అన్నారు. ఇంకా ఇతర జిల్లాల్లో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను కూడా ఇదేవిధంగా వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు.మీరు మీ మంత్రులు వెంటనే సమావేశమై మాట్లాడుకోవాలని,ఆత్మ విమర్శన చేసుకోవాలని సూచిస్తున్నానని తెలిపారు.

అనంతరం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు,కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్,కోఆర్డినేటర్ పులి రజనీకాంత్,కార్పొరేటర్లు చెన్నం మధు,బోయిన్ పల్లి రంజిత్ రావు, నల్ల స్వరూపారాణి, ఇమ్మడి లోహిత రాజు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జానకి రాములు, నార్ల గిరి రమేష్, నయీముద్దీన్,ఉడుతల సారంగ పాణి, కుసుమ లక్ష్మీనారాయణ, బండి రజిని కుమార్,పరశురామ్, యాదగిరి,పోలేపల్లి రామ్మూర్తి,సాల్వజీ రవీందర్, విద్యార్థి నాయకులు శరత్చంద్ర, బైరపాక ప్రశాంత్,సుమన్,వీరస్వామి,నాగరాజు,లంక రాజ్ గోపాల్,సౌరం రఘు, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

**- ఆయన చూపిన స్ఫూర్తిని కొనసాగించాలి**

**- జిల్లా కలెక్టర్ శశాంక**



రంగారెడ్డి, జూలై 04(తీన్మార్ న్యూస్): దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ గురువారం శ్రీ దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చిన వారే దొడ్డి కొమురయ్య అని అన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని, తెలంగాణలో భూస్వామ్యపాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య జనగామ జిల్లా దేవరుప్పుల



మండలం కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3న జన్మించారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమడానికి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు. వీరుల గాథలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనే ఉద్దేశంతో వీరుల జయంతి, వర్ధంతిలను నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించడం పట్ల కురుమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రైతాంగ సాయుధ పోరాటంలో కొమురయ్య కనబర్చిన తెగువ,పోరాట పటిమను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, బిసి సంక్షేమ అధికారి నీరజరెడ్డి, ఎ.ఓ నరసింహ రావు, బీసీ ఫ్రంట్ చైర్మన్ గోరిగే మల్లేష్ కురుమ, కె వై సి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మె మహేందర్ కురుమ, కె వై సి ఎస్ జిల్లా అధ్యక్షులు బండారు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి కుండే కృష్ణ, రాజేందర్ కురుమ, పర్వతాలు, శేఖర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, హాస్టల్ వార్డెన్ లు, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- ప్రజావాణి లో దరఖాస్తు అందజేత**

**- నూతి సైదులు ముదిరాజ్**



చిట్యాల, జూలై 04(తీన్మార్ న్యూస్): ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో 1వ వార్డులో పలు సమస్యలపై నూతి సైదులు ముదిరాజ్ దరఖాస్తులు అందజేశారు. 1వ వార్డులో వున్నటువంటి మంచినీటి వాటర్ ప్లాంట్ యొక్క బోరు గ్రౌండ్ వాటర్ తగ్గడం వల్ల మంచి నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నా వార్డు ప్రజల సమస్య తక్షణమే పరిష్కరించాలని, వార్డుకు అతి సమీపంలో ఏర్పాటు చేసినటువంటి డంపింగ్ యార్డు వల్ల వస్తున్న దుర్వాసన దోమలు ఈగలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నా పరిస్థితి కావున ఇదికూడా క్లియర్ చేయాలి. వార్డు విధుల్లో లైట్లు లేకపోవడంతో వర్షాకాలం కావున విషపూరితమైన పాములు తిస్తుగుతున్న సందర్భం కనుక విధి లైట్లు ఏర్పాటు చేయాలని, వార్డులో వున్నటువంటి ఇళ్ళ స్థలాలు రికార్డుల్లో లేనందున ఇళ్లు కట్టుకునేవారు పడుతున్న ఇబ్బందులు కావున వీటిని పరిశీలించి రికార్డుల్లో ఎక్కించవలసుందిగా కోరారు. అదేవిధంగా డ్రైనేజీ



మరియు సీసీ రోడ్ల నిర్మాణం అలాగే రోడ్డుకి ఇరు వైపులా వున్నటువంటి చెత్త కుప్పల వలన కుక్కలు కోతులు సమూహం అయి దారిన వచ్చే ప్రయానికులకు ప్రజలకు ఇబ్బంది పెడుతున్న సందర్భం కావున చెత్త బండి రోజు వచ్చేల చర్యలు తీసుకోవాలని కోరారు. అందేవిధంగా వార్డులో ఇండ్ల మద్యలో ఉన్న 11కేవి లైన్ కరెంట్ వయిర్ లు వేరే చోటు నుండి తీసి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం సహదేవులు, శివరాత్రి ముత్యాలు, రుద్రవరం లింగయ్య, రాములకొల్లు రాములమ్మ, దేవనక మంగమ్మ, రుద్రవరం యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడేది టీఎస్జేఏ

**ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు**

**నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక**



హుజుర్నగర్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో కొనసాగుతున్న 27 వేల మంది జర్నలిస్టుల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటం చేసేది తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ టీఎస్ జెఏ అని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలో టౌన్ హాలులో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కలిసి 12 డిమాండ్లతో పొందుపరిచిన వినతి పత్రాన్ని అందించి హైదరాబాదులో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలిపారు.త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మాట్లాడ నున్నట్లు యాదగిరి పేర్కొన్నారు. జర్నలిస్టులు అందరూ యూనియన్లకు అసోసియేషన్లకు అతీతంగా ఐక్యమత్యంతో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కలిసి ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా హుజూర్నగర్ నియోజకవర్గంలో అసోసియేషన్ సీనియర్ జర్నలిస్టులకు కార్డులను అందించారు. అనంతరం నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అల్వాల రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా పిడమర్తి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మాతంగి రవి,కోశాధికారిగా మాలోతు శంకర్, గౌరవ అధ్యక్షులుగా చిలక సైదులు, గౌరవ సలహాదారులుగా బరిగెల వీరయ్య,హుజూర్నగర్ నియోజకవర్గ మహిళా కమిటీ అధ్యక్షురాలిగా మెండెం రమణ లను నియమించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులను హుజూర్నగర్ నియోజకవర్గం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన కమిటీకి రాష్ట్ర కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి నాగబాబు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలుకల చిరంజీవి రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొట్టె నాగరాజు యాదవ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్లు భీమవరం రామకృష్ణారెడ్డి బరిగెల విజయ్ కుమార్ త్రిపురం లక్ష్మారెడ్డి నూతనంగా సభ్యత్వం తీసుకున్న సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నాయిగూడెం మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ**

**ఆస్పిరేషనల్ బ్లాక్ మండలంగా కన్నాయిగూడెం ఎంపిక**

**ఘనంగా సంపూర్ణ అభియాన్ కార్యక్రమం ప్రారంభం**



కన్నాయిగూడెం, జూలై 04 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచేందుకు అధికారులు లు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ , నీతి ఆయోగ్ ప్రొఫెషనల్ అధికారిని గాయత్రి తో కలిసి కన్నాయి గూడెం ఆస్పిరేషనల్ బ్లాక్ మండలంలో సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ములుగు జిల్లాలో కన్నాయిగూడెం మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ మండలంగా ఎంపికైందని దానిలో భాగంగా సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని జూలై 4 వ తేది నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూచించిన ఆరు సూచికలను ప్రామాణికంగా తీసుకొని పూర్తిగా మండలంలో అమలు చేయాలని, ఆస్పిరేషనల్ బ్లాకు ఇన్స్పిరేషనల్ బాక్స్లగా మార్చడానికి అన్ని రంగాల్లో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి నీతి ఆయోగ్ సూచించిన 6 సూచికలను మూడు నెలల ప్రణాళిక లో 100% అమలుపరిచడానికి సంపూర్ణత అభియాన్ మంచి కార్యక్రమం అని పేర్కొన్నారు. నీతి ఆయోగ్ అందించిన సూచికల్లో ముఖ్యంగా వైద్యరంగం, పౌష్టికాహారం, వ్యవసాయం, సాంఘిక సంక్షేమం ఈ నాలుగు రంగాల్లో కన్నాయిగూడెం మండలంలోని ప్రజలకు అందించడానికి నీతి ఆయోగ్ మూడు నెలల సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. వైద్యరంగంలో ప్రతి గర్భిణీ తన మొదటి త్రైమాసికంలో దగ్గర్లో ఉన్న సబ్ సెంటర్లో లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదు చేసుకుని గర్భిణిగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పూర్తిగా తెలుసుకోవాలని దీని ద్వారా తల్లి మరియు జన్మించే శిశువు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు.

30 సంవత్సరాలు పైబడిన మండలంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి బిపి మరియు డయాబెటిస్ పరీక్షలు చేసుకుని దానికి సంబంధించిన ఆరోగ్య మరియు వైద్య నియమాలు పాటించి ఆరోగ్యంగా జీవించాలని తెలిపారు. పౌష్టికాహార రంగంలో ప్రతి గర్భిణీ మహిళా ఉన్న అంగన్వాడి తనకు అందించే సప్లమెంటరీ న్యూట్రిషన్ అందుకొని తాను మరియు జన్మనిచ్చే శిశువుకి సంపూర్ణ ఆరోగ్యానికి నాంది పలకడానికి ఈ ప్రోగ్రాం ఉపయోగపడుతుందని, వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రతి ఒక్క రైతు నీళ్లలో ఉన్న లవణాలను గుర్తించి వాటికి సంబంధించి పంటలు వేసుకోవడానికి , వారి వ్యవసాయ భూముల్లో నేల పరీక్షలు చేసి ఆ నేల లో ఉన్న లవణాలను గుర్తించి దానికి తగిన పంట వేసుకొని రైతులకు మంచి దిగుబడి రావడానికి నీతి ఆయోగ్ సాల్వ్ హెల్త్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. స్థానిక ఆశ్రమ బాలుల పాఠశాలల ఈ సంపూర్ణ అభియాన్ గురించి వ్యాసరచన పోటీలు మరియు పోస్టర్ కాంపిటీషన్ మరియు క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డీఎంహెచ్ఓ అప్పయ్య, డిడబ్ల్యుఓ స్వర్ణలత లెనిన తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలి

**నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించాలని విద్యాసంస్థల బంద్**

**దామేర మండల కేంద్రంలో ర్యాలీ, మానవహారం**



దామెర, జూలై 04 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలని, నీట్ ప్రవేశ పరీక్షలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి, మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గురువారం విద్యాసంస్థల బంద్ లో భాగంగా దామెర మండల కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి మాట్లాడారు. వైద్య విద్య (నీట్)ప్రవేశ పరీక్షలో అక్రమాలపై విచారణ జరిపించాలని, నీట్ నీ రద్దు చేయాలని, మళ్లీ రాష్ట్రాల వారిగా గతంలో నిర్వహించినట్లుగానే పరీక్ష నిర్వహణ చేయాలని చాలా రోజుల నుంచి విద్యార్థి, యువజన సంఘాలు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్న ప్రధాని మోదీ ఇప్పటివరకు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని,



దేశంలో 24 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాసి ఉంటే వారి గురించి ప్రధాని కనీసం స్పందించకపోవడం చాలా బాధాకరం, నీట్ లో జరిగిన అక్రమాలకు కేంద్ర విద్యా శాఖ మంత్రిని తొలగించకపోవడం చాలా దారుణమన్నారు. అక్రమాలకు పాల్పడి విద్యార్థులకు నీటు ప్రశ్నాపత్రం 30 నుంచి 40 లక్షల రూపాయలకు అమ్ముకోవడం ఏంటని ప్రశ్నించారు. దీంతో ప్రతిభ కలిగిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల అందులో చదువుకున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించి, పాఠశాలల మూసివేతలు ఆపాలని, నీట్ పరీక్షను రాష్ట్రాలు వారిగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మొలుగురు అశోక్, డివైఎఫ్ఐ కార్యకర్తలు మట్ట సాత్విక్, బండి రాజేష్ కుమార్, పెంట పవన్, విష్ణువర్ధన్, శివ గణేష్ సాయి చంద్ర, శివకుమార్, విన్ను లు పాల్గొన్నారు

# ప్రమాదాల నివారణ కోసం అందరూ సహకరించాలి

**బాధ్యతాయుత పౌరులను కోరిన ఎస్సై శ్రీకాంత్ రెడ్డి**



తాడ్వాయి, జూలై 04 (తీన్మార్ న్యూస్): వర్షాల కారణంగా మండల పరిధిలోని రోడ్లపై ఎక్కడైనా చెట్లు వడ్డ, ఏవైనా అంతరాయం ఏర్పడితే బాధ్యతగా అందరూ సహకరించాలని, లేదంటే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించి ప్రమాదాల నివారణ కోసం అందరూ సహకరించాలని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం తాడ్వాయి రోడ్డుపై పడిన చెట్లను ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్లు ఆర్మీ రమేష్, కాంతారావులు రోడ్డుకు అడ్డం గా కిందపడిన చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఈ వాన కాలంలో చెట్ల విరిగి రోడ్ల గడ్డంగా పడినట్లయితే, రాత్రి సమయంలో మోటార్ సైకిల్, వాహనాలపై వెళ్లే వారికి ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా అడ్డంగా పడి ఉన్న చెట్లను తొలగించే ప్రయత్నం చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా కొమ్ము శంకర్





పాలకవీడు, జూన్ 04(తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా మండల పరిషత్ అధ్యక్షుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. దీనిలో భాగంగా మండల ప్రజా పరిషత్ పాలకీడు ప్రత్యేక అధికారిగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి (డీటిడివో) కొమ్ము శంకర్ ను కలెక్టర్ నియమించటంతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జీ.లక్ష్మి, ఎంపీఓ దయాకర్ యాదవ్, ఏపీఓ జి రాజు, జూనియర్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశమంతా విస్తరించిన రుతుపవనాలు

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయి గాలులు ప్రధానంగా పశ్చిమ మరియు నైరుతి దిశల నుండి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాష్ట్రంలో కింది స్థాయి గాలులు పశ్చిమ, నైరుతి దిశ నుండి వస్తున్నాయి.ఈ రోజు, రేపు, ఎల్లుండి తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలిక పాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో స్థిరమైన ఈదురుగాలులు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు సాయంత్రం, రాత్రి సమయాల్లో ఈదురు గాలులు (30 నుంచి 40 కిలో మీటర్లు) వీచే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 33 డిగ్రీలు, 25 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది.ఉపరితల గాలులు పశ్చిమ దిశలో వీచే అవకాశం ఉంది. గాలి వేగం గంటకు 10 - 14 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 30.7 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.6 డిగ్రీలుగా నమోదైంది. 77 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది.నైరుతి రుతుపవనాలు దేశంలోని అన్ని ప్రాంతాలకు జూలై 8 నాటికి విస్తరించాల్సి ఉండగా.. ఈ ఏడాది మాత్రం భిన్నంగా జూలై 2నాటికే విస్తరించాయని అమరావతి వాతావరణ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఏపీ, యానాం మీదుగా దిగువ ట్రోపోస్ఫిరిక్ నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయని తెలిపారు.అమరావతి వాతావరణ విభాగం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం, లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది.దక్షిణ కోస్తాలోనూ ఓ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఈదురు గాలులు కొన్ని చోట్ల 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో కూడా వీచే అవకాశం ఉందని తెలిపారు. రాయలసీమలోనూ ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీ

**- పార్లమెంటులో రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలు దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయి**

**- హిందువులు హింసను ప్రోత్సహిస్తారంటూ విషం కక్కారు**

**- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కశ్మీర్ లో అనేక దేవాలయాలను కూలగొట్టారు**

**- ఆర్టికల్ 370 ద్వారా హిందూ దళితులకు రిజర్వేషన్ల దక్కకుండా చేసింది**

**- అసలు రాహుల్ గాంధీ హిందువేనా..?**

**- హిందూ సమాజాన్ని కించపపర్చిన రాహుల్ గాంధీ ప్రపంచంలోని హిందువులందరికీ క్షమాపణ చెప్పాలి**

**- మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు డిమాండ్**

హైదరాబాద్ జూలై 4: పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకుడి పదవి రాజ్యాంగబద్ధమైనది. ప్రజలు పార్లమెంటు సభ్యుల నుంచి వాస్తవాలను కోరుకుంటారని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు అన్నారు.

అంతే కాకుండా పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నపుడు సహేతుకమైన విమర్శలతో నిర్మాణాత్మకమైన పాత్ర పోషించాలన్నారు.కాని కాని, రాహుల్ గాంధీ పార్లమెంటులో మాట్లాడిన మాటలు దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని,హిందువులను కించపర్చేవిధంగా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్వీ సుభాష్ తో కలిసి మాట్లాడారు.

రాహుల్గాంధీ హిందువులు హింసను ప్రోత్సహిస్తారంటూ విషం కక్కారు. హిందువులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న అభిప్రాయాన్ని వెల్లగక్కారు.భారతదేశ సంస్కృతి గురించి, అయోధ్య గురించి ఇష్టానుసారంగా మాట్లాడారని విమర్శించారు.2004లో నాటి హోంమంత్రి సుశీల్ కుమార్ షిండే గారి లాంటి వారు కొన్ని అంశాలపై ఆవేశంగా మాట్లాడి తప్పులను ఒప్పుకొని క్షమాపణ చెప్పాల్సి వచ్చింది.కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీ. అబద్ధాలకు తల్లిలాంటిది.ఇందిరాగాంధీ మరణం తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేకమంది సిక్కులను ఊచకోత కోశారు. అనేక దేవాలయాలపై దాడులు జరిగాయి.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కశ్మీర్ లో అనేక దేవాలయాలను కూలగొట్టారు. ఆర్టికల్ 370 ద్వారా హిందూ దళితులకు రిజర్వేషన్ల దక్కకుండా చేసింది.అసలు రాహుల్ గాంధీ హిందువేనా..? హిందువులు హింసకు పాల్పడుతారంటూ హిందూ సమాజాన్ని కించపపర్చిన రాహుల్ గాంధీ ప్రపంచంలోని హిందువులందరికీ క్షమాపణ చెప్పాలి.గత ఎన్నికల్లోనూ బిజెపి రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించింది.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుశ్చర్యలను సహించేది లేదు.ప్రజాస్వామ్యాన్ని పరిహాస్యం చేసేలా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డాయి.

# అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నాం

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఉత్తమ్**

**గత ప్రభుత్వం కొత్త మండలాలకు వసతులు శూన్యం అభివృద్ధిపనులకు 22 కోట్ల 73 లక్షల నిధులు మంజూరు హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు**





పాలకీడు, జూన్ 4 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం గురువారం పాలకీడు మండల కేంద్రంలో స్థానిక ఎంపీపీ, ఎంపీటీసీలు, జెడ్పిటిసిల పదవీకాలం ముగియడంతో వారికి సత్కారం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి భారీ నీటి పారుదల శాఖామంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు ఉత్తమ్ చేతుల మీదుగా శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పాటు అయిన ఆరు నెలల్లోనే పాలకీడు మండలానికి దాదాపుగా 250 కోట్లు నిధులు మంత్రి ఉత్తమ్ మంజూరు చేయడం జరిగిందని, బ్రిడ్జిలు, బీటీ రోడ్లు, లిఫ్టులు, ప్రభుత్వ కార్యాలయాలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు మాకు సహకరించిన ఉత్తమకు పాదాభివందనం అని ఆయన తెలియజేశారు. ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కొత్త మండలాలు ఏర్పాటు చేశారు. కానీ మౌలిక వసతులు ఏమి చేయలేదని మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్, ఎంపీడీవో ఆఫీసు, పోలీస్ స్టేషనులకు కోటి రూపాయలు మంజూరు చేస్తూ, ప్రభుత్వ దవాఖానకు ఒక కోటి 40 లక్షల రూపాయలు, పాలకవీడు నుంచి అంగాపురం బిటి రోడ్డుకి ఒక కోటి రూపాయలు, జానపాడు హై లెవెల్ బ్రిడ్జికి మూడు కోట్ల 80 లక్షలు, మూసి ఒడ్డు సింగారం టు రోల్లవారి గూడెం కి ఒక కోటీ 80 లక్షలతో బీటీ రోడ్డు, శూన్యంపాడు టు బెట్టే తండా బిటి రోడ్డుకు మూడు కోట్లు, చెరువు తండా టు దేవులతండాకు కోటి రూపాయలతో బీటీ రోడ్డు మొత్తం 22 కోట్ల 73 లక్షలతో నిధులు విడుదల చేశామని, 173 కోట్లతో జాన్ పాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభమయ్యాయని తెలియజేశారు. గుండెబోయిన గూడెం లిఫ్ట్ ని ఎల్ 14 వరకు పొడిగించాలని రైతులు కోరడం జరిగింది. ఈ విషయంపై పరిశీలన చేస్తానని మంత్రి మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, జిల్లా మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి.

**ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి**

**ప్రైవేట్ విద్యాసంస్థలపై అధికారుల నియంత్రణ ఉండాలి**

**గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్**

హుస్నాబాద్ : ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా కొనసాగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ ప్రభుత్వాన్ని కోరారు.. నేడు సంఘ కార్యాలయంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బోడా మోహన్ నాయక్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో బీమా సాహెబ్ మాట్లాడుతూ జిల్లాలో రకరకాల ముద్దు పేర్లతో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్లు కాలేజీలు విద్యార్థులను తల్లిదండ్రులను మభ్యపెడుతూ విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా, అనుభవం లేని ఉపాధ్యాయులను నియమించుకొని, కనీస సౌకర్యాలు కల్పించకుండా కేవలం లాభాల కోసమే విద్యాసంస్థలు నడుస్తున్నాయని అన్నారు.రోజురోజుకీ పేదలు మధ్యతరగతి వర్గాలకు విద్య అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు కనీస పర్యవేక్షణ కూడా చేయడం లేదని, మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల కట్టడికి జీవోనెంబర్ 1,42 లను పకడ్బందీగా అమలు చేయాలని,తక్షణమే ఫీజుల నియంత్రణకు అసెంబ్లీలో చట్టం చేసుకోరావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ..విద్య హక్కు చట్టం- 2009 ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో గిరిజన దళిత పిల్లలకి 25% ఉచిత సీట్లు కేటాయించాలని ఉన్నప్పటికీ పాటించడం లేదని అన్నారు తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.. ఈ సమావేశంలో నగర కార్యదర్శి రవీందర్ నాయక్, జిల్లా నాయకులు లక్ పతి నాయక్ , శ్రీనివాస్ నాయక్, రమేష్ నాయక్ ,సురేష్, రాజు, ప్రకాష్ నాయక్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో 35 శాతం పెరిగిన వాహనాలు

హైదరాబాద్, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రోడ్లపై రోజురోజుకు వాహనాల సంఖ్య పెరిగిపోతున్నది. పర్సన్ వాహనాల కొనుగోలుకే ప్రజలు మొగ్గు చూపుతుండడంతో.. ఐదేండ్లలో వాహనాల అమ్మకాలు విపరీతంగా పెరిగిపోయాయి. దీని ద్వారా రవాణా శాఖకు పన్నుల ద్వారా ఆదాయం సమకూరుతున్నప్పటికీ.. రోడ్లను విస్తరించకపోవడంతో నగర ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలుష్యం సైతం పెరిగిపోతున్నది. ప్రజా రవాణాను కూడా ఆయా శాఖలు పట్టించుకోకుపోవడంతో అవి సత్ఫలితాలనివ్వడం లేదుగ్రేటర్ హైదరాబాద్ సుమారు 800 కిలోమీటర్ల మెయిన్ రోడ్డును కలిగి ఉన్నది. 2019 లో ప్రతి కిలోమీటరుకు 6500 వాహనాలు మాత్రమే ఈ రోడ్లపై తిరుగుతుండేవి. 2024 నాటికి ఈ సంఖ్య 35 శాతం పెరిగి పది వేలకు చేరుకున్నది. ఇందులో ఏడు వేల ద్విచక్ర వాహనాలు, 1900 కార్లు ఉన్నట్లు గుర్తించా రు. 2019లో నగర రోడ్లపై సగటున 54 లక్షల వాహనాలు తిరుగుతుండగా.. ఈ సంఖ్య ప్రస్తుతం 80 లక్షలకు చేరుకున్నది. రవాణా శాఖ లెక్కల ప్రకారం నగరంలో 59 లక్షల ద్విచక్ర వాహనాలు, 14.3 లక్షల కార్లు ఉన్నాయి. నగరంలో ఉదయం 8.30 గంటల నుం చి 11 గంటల వరకు రోడ్లపైకి ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటున్నది. రవాణా శాఖ లెక్కల ప్రకారం రంగారెడ్డి జిల్లా కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయం పరిధిలో ప్రతిరోజు సగటున 1500 కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్‌కు వస్తున్నాయి. రెండేళ్ల క్రితం ఈ సంఖ్య వెయ్యి లో పే ఉండేది. దీన్ని బట్టి కొత్త వాహనాల సంఖ్య ఎంత పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు.జీహెచ్ఎంసీ పరిధిలో 72 కిలోమీటర్ల మేర మెట్రోను 2017లో అందుబాటులో తీసుకువచ్చారు. దీంతో నగరంలో ట్రాఫిక్, కాలు ష్యం సమస్య తగ్గుతుందని అంతా భావించా రు. అయితే పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రా లేదు. గ్రేటర్ పరిధిలో ప్రజా రవాణా చేసే ఆ ర్టీసీ, మెట్రో, ఎంఎంటీఎస్ మధ్య సమన్వయం లోపించినట్లు కనిపిస్తున్నది. మెట్రో స్టేషన్లకు వచ్చే ప్రయాణికుల కోసం చుట్టు పక్కల కాలనీల నుండి మినీ బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు గతంలో ఆర్టీసీ ప్రకటించింది. కొన్ని రోజులపాటు సిటీ బస్సులను నడిపినా తర్వాత వాటిని నిలిపివేయడంతో సమస్య మొదటికొచ్చింది. దీంతో ప్రజలు మెట్రో స్టేషన్లకు వ్యక్తిగత వాహనాల మీద వస్తున్నారు. ఇలా రద్దీ సమయంలో వాహనాలన్నీ రోడ్లకెక్కుతుండడంతో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారుతున్నది. ఇప్పటికైనా ప్రజారవాణా చేసే శాఖలు సమన్వయంతో పని చేసి వ్యక్తిగత వాహనాలు రోడ్ల మీదకు రాకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని నగరవాసులు కోరుతున్నారు.

గ్రేటర్ పరిధిలో వాహనాల సంఖ్య ఇలా..

ఈ కార్ట్ 41
ప్రైవేట్ సర్వీస్ వెహికల్స్ 2,274
కాంట్రాక్ట్ క్యారేజ్ 6,835
స్టేజ్ క్యారేజెస్ 8,569
విద్యా సంస్థల బస్సులు 14,624
మ్యాక్సి క్యాబ్‌లు 15,754
ఇతర వాహనాలు 40,421
ట్రాక్టర్ అండ్ ట్రాలీస్ 45,806
మోటార్ క్యాబ్ 79,609
ఆటో రిక్షా 1,07,862
గూడ్స్ క్యారేజెస్ 3,14,359
మోటార్ కార్స్ 14,82,028
మోటార్ సైకిల్స్ 59,25,468

# తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలి

**-జార్ఖండ్ తరహా లో పింఛన్లు ఇవ్వాలి**

**-తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకురాలు సువర్ణ సులోచన**

మంథని: తెలంగాణ కోసం పోరాడి తెలంగాణ సాధించుకునే క్రమంలో మాపై చాలా కేసులు నమోదయ్యాయి, ఎన్నోసార్లు జైల్లో కెళ్లినం మాలాంటి ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఝార్ఖండ్ రాష్ట్రం తరహాలో తమకు పింఛన్లు అందించాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర నాయకురాలు సువర్ణ సులోచన సీనియర్ న్యాయవాది మాదాటి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనునిత్యం పోరాటాలు చేసి తెలంగాణ వచ్చేంతవరకు శ్రమించిన మా ఉద్యమకారులని మివల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించబోతుందని తెలంగాణ ఉద్యమకా కారులను తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రోత్సహించిన కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తెలంగాణ కోసం అమరులైన 1500 మంది అమరుల కుటుంబాలను పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి పదవి అలంకరించిన తర్వాత మా తెలంగాణ ఉద్యమకారులను పూర్తిగా పక్కకు పెట్టేసి గుర్తించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారిని తెలంగాణ ఉద్యమాన్ని అణచివేయాలని కుట్రలు చేసిన నాయకులకు కెసిఆర్ వారిని చేరదీసి అందలం లెక్కించి మంత్రులను చేసిన ఘనత కల్వకుంట చంద్రశేఖర్ కి దక్కుతుందని వారన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రకటిస్తే ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కనుమరుగై పోతుందని రాజకీయ సర్వేలు చెప్పిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడానికి మొగ్గుచూపిందని తెలంగాణ వస్తే అమరుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని తెలంగాణ ప్రజలు బాగుపడతారని గుర్తించి తెలంగాణను ఇవ్వడం జరిగిందని వారన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మా ఉద్యమకారులను గుర్తించి మాకు నివాస భూమి, ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు బస్సు ప్రయాణానికి బస్సు పాసులు అందించి ఆదుకోవాలని కోరారు. ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామని వారన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు తోకల మల్లేష్ చిదురాల మధుకర్ రెడ్డి ఎస్కే ముజీబ్, మిరియాల రామిరెడ్డి, దాసరి శంకర్, బొడ్డు వెంకటేశ్వర్లు ఎస్.కె చాంద్ భాషా లు పాల్గొన్నారు.

# జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ,ఎంపిపిలకు సన్మానం

కరీంనగర్: కరీంనగర్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో 2019 నుండి 24 వరకు పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్న జడ్పీ చైర్మన్, జడ్పీటిసి, ఎంపిపి లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ గణపతి, వైస్ చైర్మన్ పెరాల గోపాల్ రావు , జడ్పీటిసి, ఎంపిపి లను మంత్రి ఘనంగా సత్కరించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా పరిషత్ వీడ్కోలు సభకు రావాలని జిల్లా పరిషత్ చైర్మన్ ,సీఈఓ ఆహ్వానించారు. 5 సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న జిల్లా పరిషత్ సభ్యులకు ,ఎంపిపి లకు శుభాకాంక్షలు. 5 సంవత్సరాల ప్రజా జీవితంలో నిధులున్నా ,లేకున్నా అనేకా కష్టాలు వచ్చినా ప్రజల సమస్యలు ఎదుర్కొని మంచి పేరు సంపాదించుకున్నారు. జడ్పీటిసి సభ్యునిగా మీ పదవి ముగిసినప్పటికీ ప్రజా జీవితంలో మీరు మళ్ళీ ఏదో ఒక రూపంలో ఎన్నికై ప్రజలతో ఉండాలనీ కోరుకుంటున్న. నేను గతంలో కొత్తగా సింగిల్ విండో అధ్యక్షుడు అయిన తరువాత పెద్దల ఆశీర్వాదం తో సహకార రంగంలో విజయవంతంగా పని చేశా. కరీంనగర్ జిల్లా పరిషత్ కు మా రాజకీయ గురువు చొక్కారావు గతంలో చైర్మన్ గా అయ్యారు... తరువాత చాలా మంది ఎన్నికయ్యారు. ప్రజా సమస్యలు పరిష్కరించిన వాటికి సంతృప్తిగా తీపి గుర్తుగా ఉంటాయి. కొన్ని పరిష్కారం కానివి ఉన్న వాటిని మళ్ళీ పరిష్కారం దిశగా పదవుల్లో ఉన్నా లేకున్నా అవి సాధించే దిశగా చర్యలు తీసుకోవాలి. భవిష్యత్ లో స్థానిక సంస్థలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని మా ముఖ్యమంత్రి రేవంత్ గారి నేతృత్వంలో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. పదవుల్లో ఉన్నన్ని రోజులు రాజకీయాలకు అతీతంగా స్నేహపూర్వకంగా ,ఆరోగ్యకైరమైన వాతావరణం లో పని చేశాం. రాబోయే కాలంలో మీకు మరింత మంచి జరగాలని , భవిష్యత్ లో మరిన్ని పదవులు రావాలని కోరుకుంటున్న. పదవి పూర్తి చేసుకున్న జడ్పీటిసి లకు శుభాకాంక్షలు తెలుపుతున్న. రాజకీయాలకు అతీతంగా సహృద్భావ వాతావరణంలో కలిసి పనిచేస్తున్నాం. ఏ సమస్య ఉన్న పార్టీలకు అతీతంగా ఓపెన్ గా చెప్పుకోవచ్చు. మీరంతా భవిష్యత్ లో మరిన్ని పదవులు సాధించవచ్చు.. ప్రజా జీవితంలో మరింతగా ముందుకు పోతుండాలని కోరుకుంటున్నానని అన్నారు.

# అక్రమ కేసులు బనాయించారు..ఆస్థులు సీజ్ చేసారు..డబ్బులు కాజేసారు

హైదరాబాద్: తమపై అక్రమ గంజాయి కేసులు నమోదుచేసి ఆస్తులు సీజ్ చేసి.డబ్బులు కాజేసినా పోలీసులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడు వంకుడొతు వీరన్న సీఎం రేవంత్ రెడ్డి.డిజిపి.ఏసీబీ డీజీ ని పిర్యాదు చేశారు . మలక్ పేట కళ్యాణ్ నగర్ లో హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ నివాసం ఏర్పాటు చేసిన సమావేశంలో బాధితుడు వివరాలు వెల్లడించారు

మహబూబా బాద్ జిల్లా గూడూరు మండలం అపూర్ గ్రామానికి చెందిన తమ కుటుంబానికి టీ ఎస్-నాబ్ లీక్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నా తమ బంధువు భూక్య రాజేందర్ కు పాత తగాదాలు ఉన్నాయని తెలిపారు. దింతో టీఎస్-నాబ్.లంగర్ హౌస్ పోలీసు అధికారుల అండ దండలతో తన ఫోన్ ట్రాక్ చేసి గత ఆగస్టు 9 ఘట్కేసర్ టోల్ గేట్-9వద్ద డ్రైవర్ పై వస్తున్న తన వాహనంతో పాటు అరెస్ట్ చేసి వారం రోజుల పాటు చిత్ర హింసలు పెట్టి తమ కుటుంబ సభ్యుల అరుగురిపై తప్పుడు కేసు నమోదు చేశారని ఆరోపించారు. ఎన్ కౌంటర్ చేస్తామని బెదిరించారని చెప్పారు.

అత్తాపూర్ లో వాహనం గంజాయి తరలిస్తున్నారని సిన్ సృష్టించారని చెప్పారు. తను భూమి కొనుగోలు దారుడి వద్దకు వెళ్లి రూ.33 లక్షలు వసూలు చేసారని ఆరోపించారు. తాను. తమ కుటుంబ సభ్యులు వ్యాపారాలు.ఉద్యోగాలు చేసుకొని ఉన్నతంగా బతుకుతున్నామని తెలిపారు. పాత కక్ష్యలు నేపథ్యంలో టార్గెట్ చేసి తమ కుటుంబాన్నిజైలుపాలు చేశారని విమర్శించారు. తమ అక్రమ అరెస్ట్ అయిన సమయనీ లో తమ కుటుంబ సభ్యులు కోర్టులో ఊజీఏవజీబ కార్పస్ పిటిషన్ వేయకుండా నిర్బంధంలో ఉంచారని చెప్పారు. 10 నెలలుగా పోలీసులు వేధింపులు తమ కుటుంబం తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తున్నామని వెల్లడించారు.కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆరు నెలల రిమాండ్ తరువాత విడుదల అయ్యామని.అయినా పోలీసులు బెదిరింపులు ఆగడం లేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఈ ఘటన పై విచారణ చేపడితే టీఎస్-నాబ్ పోలీసులు. లంగర్ హౌజ్ ఇన్స్పెక్టర్ అకృత్యాలు వెలుగులోకి వస్తున్నాయని స్పష్టం చేశారు. గంజాయి సరఫరా సాకుతో అమాయక పేద ప్రజలను బలిచేస్తున్నారని ఆరోపించారు. విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.పోలీసులు తమను టార్గెట్ చేసుకొని అక్రమంగా అరెస్ట్ చేసి తప్పుడు గంజాయి కేసులు నమోదు చేసి కుటుంబ సభ్యులను జైలు పాలు చేసి ఆస్తులు సీజ్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితుడు వంకుడొతు వీరన్న ఆరోపించారు.

# క్రమశిక్షణ తో విధులు నిర్వహించండి

**జీ.ఎం ఏ.పీ.ఏ**

కమాన్ పూర్: చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఏ.పీ. ఏ. జీ.ఎం. కే.వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణిలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులను ఇటీవల జారీ చేయడం జరిగినది. అందులో 69 మంది అభ్యర్థులకు స్థానిక ఎం.వి.టి.సి. లో శిక్షణ కొరకు ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎం.వి.టి.సి నందు నిర్వహించిన కార్యక్రమంలో వారిని ఉద్దేశించి ఏ.పీ.ఏ. జీ.ఎం. శ్రీ కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో ఉద్యోగం రావడం అదృష్టమని, సంస్థ ఇచ్చేటువంటి శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, ఉద్యోగంలో చేరిన తరువాత క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని అన్నారు. అంతేకాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రత తో విధులు నిర్వహించాలని, ఎం.వి.టీ.సి శిక్షణ పూర్తయిన వెంటనే ఇచ్చిన గడువులోపు విధులలో చేరాలని అన్నారు.

సింగరేణి సంస్థ లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించడానికి ప్రస్తుతం చాలా అవకాశాలు ఉన్నందున, దీనిని సద్వినియోగం చేసుకొని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసమే కాకుండా వారి కుటుంసభ్యుల కోసం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. కావున ప్రతి ఉద్యోగి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం మొక్కలను నాటారు.

ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎం బి.సత్యనారాయణ,ఎం.వి.టి.సి. మేనేజర్ మల్లన్న, డి.వై.ఎస్.ఇ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లెజెండ్స్ జెర్సీలతో విమాన సర్వీస్..

పదమూడేండ్ల ఐసీసీ ట్రోఫీ కరువు తీర్చిన భారత జట్టు కు దేశమంతా జేజేలు పలుకుతోంది. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ నివాసంలో అభినందనలు..

మర్యాదల తర్వాత ఓపెన్ టాప్ బస్సులో పరేడ్ కోసం ముంబై విమానమెక్కిన టీమిండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ (%ఎఱతీష్ ఖశీష్ట్రశ్రీఱ%), రోహిత్ శర్మ లకు అరుదైన గౌరవం దక్కింది. అవును.. ఈ ఇద్దరు లెజెండ్స్ జెర్సీ నంబర్లతో ఎయిరిండియా విస్తార కంపెనీ సర్వీస్ నడిపింది. టీమిండియాను 'యూకే1845' పేరుతో ఢిల్లీ నుంచి ముంబైకి చేర్చింది.ప్రపంచ కప్ విజేతలకు పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ జెర్సీ నంబర్ 18 కాగా.. హిట్‌మ్యాన్ జెర్సీ 45. టీ20లకు గుడ్ బై చెప్పేసిన 'రోకో'కు తమ కంపెనీ తరఫున ఈ గౌరవం కల్పించినట్టు విస్తార తెలిపింది. అంతేకాదు బార్బడోస్ నుంచి ఢిల్లీకి భారత జట్టును చేర్చిన విమాన సర్వీస్‌కు »AIC24WC పేరు ఖరారు చేసిన విషయం తెలిసిందే.

అభినందనల వెల్లువ

బార్బడోస్ నుంచి పొట్టి ప్రపంచ కప్ ట్రోఫీతో స్వదేశంలో అడుగుపెట్టిన భారత జట్టుకు అభిమానులు నీరాజనాలు పలుకుతున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో దిగడంతో మొదలైన అభినందనల వెల్లువ ఇంకా



రెట్టింపు అవుతోంది. వరల్డ్ కప్ ట్రోఫీతో ఉదయం ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన భారత జట్టు సభ్యులు.. అశేష అభిమానుల సమక్షంలో విక్టరీ పరేడ్‌కు రెడీ అవుతున్నారు.

సాయంత్రం 4:30 గంటలకు ముంబైలో మెరైన్ డ్రైవ్ పరేడ్ షురూ కానుంది. అక్కడ ఓపెన్ టాప్ బస్సులో రోహిత్ సేన వరల్డ్ కప్ ట్రోఫీని అభిమానులకు చూపిస్తూ.. సందడిగా ముందుకు సాగనుంది. అనంతరం రాత్రి 7:00 గంటలకు వాంఖడే స్టేడియంలో జగజ్జేతలకు బీసీసీఐ సన్మానం చేయనుంది.

# ప్రధాని మోదీకి బీసీసీఐ ప్రత్యేక బహుమతి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని టీమ్ ఇండియా క్రికెటర్లు ఇవాళ కలిసిన విషయం తెలిసిందే. టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం స్వదేశానికి చేరుకున్న రోహిత్ సేన.. ఉదయం 11 గంటలకు ప్రధాని నివాసంలో మోదీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోదీకి బీసీసీఐ (%దీజజ×%) ప్రత్యేక బహుమతి అందించింది. 'నమో' నెంబర్ 1 పేరున్న ప్రత్యేక టీమ్ ఇండియా జెర్సీని అందజేసింది. భారత ఆటగాళ్ల సమక్షంలో బీసీసీఐ సెక్రటరీ జైషా , అధ్యక్షుడు రోజర్ బిన్నీ ఈ జెర్సీని మోదీకి ప్రెజెంట్ చేశారు. ప్రధాని మోదీతో భేటీ అనంతరం టీమ్‌ఇండియా జట్టు ముంబైకి బయల్దేరి వెళ్లింది. సాయంత్రం విజయోత్సవ ర్యాలీలో పాల్గొననుంది. ముంబైలోని ప్రఖ్యాత నారీమన్ పాయింట్ నుంచి వాంఖడే స్టేడియం దాకా (సుమారు రెండు కిలోమీటర్లు) ఓపెన్ బస్‌లో ప్రపంచకప్ వీరులు విక్టరీ పరేడ్‌లో పాల్గొంటారు. ఇదే విషయమై బీసీసీఐ కార్యదర్శి జై షా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ప్రపంచకప్ గెలిచిన టీమ్‌ఇండియాను గౌరవించుకునేందుకు విజయోత్సవ ర్యాలీలో భారీగా పాల్గొనండి' అని ట్వీట్ చేశాడు. 'ఈ ఆనంద క్షణాలను మేము మీ అందరితో పంచుకోవాలను




కుంటున్నాం. మెరైన్ డ్రైవ్ నుంచి మొదలుకాబోయే విక్టరీ పరేడ్‌లో కలుద్దాం' అంటూ రోహిత్ శర్మ ట్వీట్ చేశాడు. ర్యాలీ ముగిశాక బీసీసీఐ ఆధ్వర్యంలో వాంఖడేలో ఆటగాళ్లకు, కోచింగ్ సిబ్బందికి చిరు సత్కారం ఏర్పాటు చేసింది. బీసీసీఐ ప్రకటించిన రూ. 125 కోట్ల ప్రైజ్‌మనీనీ ఇక్కడే అందజేసే అవకాశమున్నట్టు సమాచారం.

# 'ఇదొక గొప్ప గౌరవం.. థాంక్యూ సర్'..
# కోహ్లి ఇన్‌స్టా పోస్ట్ వైరల్

బార్బడోస్ నుంచి పొట్టి ప్రపంచ కప్ ట్రోఫీతో స్వదేశంలో అడుగుపెట్టిన భారత జట్టు కు అభిమానులు నీరాజనాలు పలుకుతున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో దిగడంతో మొదలైన అభినందనల వెల్లువ ఇంకా రెట్టింపు అవుతోంది.

వరల్డ్ కప్ ట్రోఫీతో ఉదయం ప్రధాని నరేంద్ర మోడీ ని కలిసిన భారత జట్టు సభ్యులు తమ విజయానికి దక్కిన గౌరవమర్యాదలను చూసి పొంగిపోతున్నారు. ప్రధాని నివాసంలో బ్రేక్‌ఫాస్ట్.. ఫొటో సెషన్ తర్వాత విరాట్ కోహ్లీ ప్రైమ్ మినిస్టర్ మోడీకి ధన్యవాదాలు తెలిపాడు. అల్పాహారం తర్వాత ప్రధానికి షేక్ హ్యాండ్ ఇస్తూ దిగిన ఫొటోను విరాట్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టాడు. ఆ ఫొటోకు 'గౌరవనీయులైన ప్రధాని నరేంద్ర మోడీ గారిని కలవడం నిజంగా గొప్ప గౌరవం. మమ్మల్ని ప్రధాని నివాసానికి ఆహ్వానించినందుకు థ్యాంక్యూ సర్' అని క్యాప్షన్ రాశాడు.

వరల్డ్ కప్ ట్రోఫీతో ప్రధాని మోడీని కలవడం పట్ల లెగ్ స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్ సైతం సంతోషం వ్యక్తం చేశాడు. 'జట్టు సభ్యులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీగారిని కలవడం ఎంతో గర్వంగా ఉంది. ప్రోత్సాహకరమైన మీ మాటలకు ధన్యవాదాలు సర్' అని చాహల్



తన పోస్ట్‌లో వెల్లడించాడు.

ఓపెన్ టాప్ బస్సులో..

ఢిల్లీలో ప్రధానితో ఫొటో దిగాక భారత జట్టు ముంబై బయల్దేరింది. సాయంత్రం 4:30 గంటలకు 'మెరైన్ డ్రైవ్' పరేడ్ షురూ కానుంది. అక్కడ ఓపెన్ టాప్ బస్సులో రోహిత్ సేన వరల్డ్ కప్ ట్రోఫీని అభిమానులకు చూపిస్తూ.. సందడిగా ముందుకు సాగనుంది. అనంతరం రాత్రి 7 గంటలకు వాంఖడే స్టేడియంలో జగజ్జేతలకు బీసీసీఐ సన్మానం చేయనుంది.

# విమానంలో టీమ్‌ఇండియా సెలబ్రేషన్స్.. రోహిత్ శర్మ ఫన్నీ ఎక్స్‌ప్రెషన్స్ చూశారా..

టీ20 ప్రపంచకప్ సాధించి విశ్వవిజేతగా నిలిచిన రోహిత్ సేన ఎట్టకేలకు స్వదేశంలో అడుగుపెట్టింది. మ్యాచ్ అనంతరం బెరిల్ హరికేన్ తుఫాను కారణంగా బార్బడోస్‌లోనే చిక్కుకుపోయిన రోహిత్ సేన..

బీసీసీఐ ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో గురువారం ఉదయం ఢిల్లీలో దిగింది. 17 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత టీ20 ప్రపంచకప్‌తో స్వదేశంలో అడుగుపెట్టిన టీమ్‌ఇండియాకు అభిమానులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అయితే, ఈ ప్రయాణంలో టీమ్‌ఇండియా ప్లేయర్స్ టీ20 గెలుపును సెలబ్రేట్ చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోని బీసీసీఐ తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. ఇందులో కెప్టెన్ రోహిత్ శర్మ ఫన్నీ ఎక్స్‌ప్రెషన్స్‌తో ఆకట్టుకున్నారు. ట్రోఫీతో ఫన్నీ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ ఫొటోలకు ఫోజులిచ్చారు. ఇక కోహ్లీ సహా ఇతర ఆటగాళ్లు సైతం ట్రోఫీతో ఫొటోలు దిగుతూ గెలుపును సరదాగా సెలబ్రేట్ చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.

ముంబైలో విజయోత్సవ ర్యాలీ ఉదయం 11 గంటలకు రోహిత్ సేన ప్రధాని మోదీతో ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బందితో మోదీ అల్పాహార విందు చేయనున్నారు. అనంతరం ప్రత్యేక విమానంలో ముంబైకి బయల్దేరుతుంది. అక్కడ సాయంత్రం విజయోత్సవ ర్యాలీలో పాల్గొననుంది. ముంబైలోని ప్రఖ్యాత నారీమన్ పాయింట్ నుంచి వాంఖడే స్టేడియం దాకా (సుమారు రెండు కిలోమీటర్లు) ఓపెన్ బస్‌లో



ప్రపంచకప్ వీరులు విక్టరీ పరేడ్‌లో పాల్గొంటారు. ఇదే విషయమై బీసీసీఐ కార్యదర్శి జై షా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ప్రపంచకప్ గెలిచిన టీమ్‌ఇండియాను గౌరవించుకునేందుకు విజయోత్సవ ర్యాలీలో భారీగా పాల్గొనండి' అని ట్వీట్ చేశాడు. 'ఈ ఆనంద క్షణాలను మేము మీ అందరితో పంచుకోవాలనుకుంటున్నాం. మెరైన్ డ్రైవ్ నుంచి మొదలుకాబోయే విక్టరీ పరేడ్‌లో కలుద్దాం' అంటూ రోహిత్ శర్మ ట్వీట్ చేశాడు. ర్యాలీ ముగిశాక బీసీసీఐ ఆధ్వర్యంలో వాంఖడేలో ఆటగాళ్లకు, కోచింగ్ సిబ్బందికి చిరు సత్కారం ఏర్పాటు చేసింది. బీసీసీఐ ప్రకటించిన రూ. 125 కోట్ల ప్రైజ్‌మనీనీ ఇక్కడే అందజేసే అవకాశమున్నట్టు సమచారం.

# ముంబైలో 'విక్టరీ పరేడ్'..
# అభిమానులూ ఇవి గుర్తుపెట్టుకోండి

పొట్టి ప్రపంచ కప్ ట్రోఫీతో స్వదేశంలో అడుగుపెట్టిన భారత జట్టుకు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభిస్తోంది. గురువారం ఉదయం ప్రధాని నరేంద్ర మోడీ నివాసంలో అల్పాహారం ఆరగించిన రోహిత్ బృందం..

ప్రధానితో ఫొటో సంబురంలో పాల్గొంది. అనంతరం అశేష అభిమానుల మధ్య విజయోత్సవ పరేడ్ కోసం భారత జట్టు ముంబైకి బయల్దేరింది. ఈ నేపథ్యంలో నిర్వాహకులు అభిమానులకు ఎలాంటి ఆటంకాలు ఎదురవ్వకూడదనే ఉద్దేశంతో ముందస్తుగా కొన్ని ఆదేశాలిచ్చారు. అవేంటంటే.?

చారిత్రాత్మకమైన ఈ సెలబ్రేషన్స్‌లో పాల్గొనాలనుకునే అభిమానులు మెరైన్ డ్రైవ్‌కు సాయంత్రం 4:30 గంటల లోపే చేరుకోవాలి. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రజా రవాణాను ఆశ్రయించండి. అక్కడికి వచ్చాక అందరూ ప్రొమనెడ్ వైపు మాత్రమే జమ కావాలి.

టీమిండియా ఆటగాళ్ల పరేడ్ బస్సు వెనకాలగానీ, బస్సుకు సమీపంగా గానీ ఎవరూ పరుగెత్తకూడదు. రోడ్డు పక్కన ఉన్న స్తంభాలు ఎక్కడం, డివైడర్ల మీద నొల్చోవడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలకు ఎవరూ పాల్పడకూడదు.

ఇక వాంఖడే స్టేడియంలో భారత జట్టును బీసీసీఐ సత్కరించనుంది.



అందరికి ప్రవేశం ఉచితం కాబట్టి.. ఈ వేడుకను కండ్లారా చూడాలనుకునేవాళ్లంతా సాయంత్రం 6:30 గంటలకు ముందే స్టేడియంలో ఉండాలి.


రాత్రి 7:00 గంటలకు బీసీసీఐ పెద్దలు టీమిండియా సభ్యులను, హెడ్‌కోచ్ పదవి కాలం ముగించుకున్న రాహుల్ ద్రవిడ్, ఇతర సహాయక బృందాన్ని సన్మానించనున్నారు. ఇప్పటికే కెప్టెన్ రోహిత్ శర్మ భారీగా ఈ పరేడ్‌కు హాజరవ్వాలని ఫ్యాన్స్‌కు పిలుపు నిచ్చాడు. దాంతో, ముంబైవాసులంతా పెద్ద సంఖ్యలో వరల్డ్ కప్ విజేతలకు స్వాగతం పలికేందుకు సిద్ధమైపోయారు.

# టీ20 ప్రపంచకప్‌లో సూర్య క్యాచ్‌పై వివాదం..
# షాక్ నుంచి తేరుకోలేకపోతున్న సఫారీ ఫ్యాన్స్!

**బౌండరీలైన్ తాకినట్లు సఫారీ ఫ్యాన్స్ వీడియో**
**ఖండించిన దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ పొల్లాక్**

బార్బడోస్: వెస్టిండీస్ వేదికగా ఇటీవలే ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో సూర్యకుమార్‌యాదవ్ సంచలన క్యాచ్ వివాదం అవుతూనే ఉన్నది. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో డేవిడ్ మిల్లర్ క్యాచ్‌ను సూర్యకుమార్ కండ్లు చెదిరే రీతిలో పట్టిన క్యాచ్‌తో మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. అప్పటి వరకు విజయంపై గంపెడు ఆశలు పెట్టుకున్న సఫారీలు మిల్లర్ ఔట్‌తో హతాశులయ్యారు. ఫైనల్ ముగిసి ఐదు రోజులవుతున్నా.. ఇంకా ఆ షాక్ నుంచి తేరుకోలేకపోతున్నారు.

ఆ జట్టు ఫ్యాన్స్ మాత్రం మ్యాచ్ ఫలితాన్నే మార్చిన సూర్య క్యాచ్‌ను వివాదాస్పదం చేసే ప్రయత్నం చేస్తున్నారు. బెన్ కర్టిస్ అనే దక్షిణాఫ్రికా అభిమాని సూర్య క్యాచ్ వీడియోను జూమ్‌లో చూపిస్తూ..స్పష్టంగా కాలు బౌండరీలైన్‌కు తాకుతున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేసి కామెంట్ చేశాడు. 'సూర్య క్యాచ్‌ను వివిధ కోణాల్లో పరిశీలించాల్సింది. అతని కాలు బౌండరీ లైన్‌ను తాకినట్లు వీడియోలో క్లియర్‌గా కనిపిస్తున్నది' అని రాసుకొచ్చాడు. దీనికి



ఓ ఇంగ్లండ్ ఫ్యాన్ కూడా వంతపాడాడు.

మరోవైపు దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ షాన్ పొల్లాక్ మాత్రం వేరేలా స్పందించాడు. 'క్యాచ్‌లో ఎలాంటి లోపం లేదు. బౌండరీ లైన్ మారినా కుషన్‌కు అతని కాలు తాకలేదు. అద్భుతమైన నైపుణ్యం' అంటూ రాసుకొచ్చాడు. సూర్య సూపర్ క్యాచ్‌ను అభినందించాల్సింది పోయి లోపాలు ఎందుకు వెతకడం అంటూ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# హార్దిక్ పాండ్యాకు ముంబై ఫ్యాన్ సారీ...
# టీ20 వరల్డ్ కప్ ప్రదర్శనతో మళ్లీ..!

తాజాగా బార్బడోసే లో జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో అద్భుత ప్రదర్శనతో భారత్ కు టైటిల్ అందించిన హార్దిక్ పాండ్యాపై ప్రశంసల జల్లు కురుస్తోంది. అసమాన ఆల్ రౌండింగ్ ప్రతిభతో టీ20ల్లో భారత్ రెండోసారి టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన హార్దిక్ పాండ్యాపై టీమిండియా అభిమానులతో పాటు అతని ఐపీఎల్ టీమ్ ముంబై ఇండియన్స్ అభిమానులు కూడా ప్రశంసలు కురిస్తున్నారు.

ఇదే క్రమంలో ఓ అభిమాని హార్దిక్ పాండ్యాకు సారీ చెప్పడం చర్చనీయాంశమైంది.

బార్బడోస్ నుంచి ఇవాళ స్వదేశానికి తిరిగి వచ్చాక ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన టీమ్ ఇండియా ఆ తర్వాత ముంబైకి బయలుదేరింది. ప్రధానమంత్రితో తమ భేటీ ముగించుకున్న భారత బృందం రోడ్ షో కోసం ముంబైకి వెళ్లింది. ముంబై విమానాశ్రయం చుట్టూ అభిమానులు గుమిగూడి జట్టుకు స్వాగతం పలికారు. అదే సమయంలో ఐపీఎల్ 2024 సీజన్‌లో తనను దుర్భాషలాడినందుకు హార్దిక్ పాండ్యాకు అభిమానుల్లో ఒకరు ఉద్వేగభరితమైన క్షమాపణలు చెప్పారు.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సందర్భంగా పాండ్యాను దుర్భాషలాడినందుకు ఆ అభిమాని లైవ్ టీవీలో భారత జట్టును




అభినందించేందుకు ముంబై విమానాశ్రయంలో నిలబడి క్షమాపణలు చెప్పాడు. గతంలో పాండ్యాను ఆపార్థం చేసుకున్నందుకు క్షమాపణలు చెప్తున్నట్లు అతను పేర్కొన్నాడు. గతంలో ముంబై కెప్టెన్ గా రోహిత్ శర్మ స్థానంలో గుజరాత్ టైటాన్స్ నుంచి తెచ్చుకున్న హార్దిక్ పాండ్యాను ఫ్రాంఛైజీ ఎంచుకోవడం, దీన్ని జీర్ణించుకోలేక భారీ స్థాయిలో అభిమానులు జట్టును సోషల్ మీడియాలో అన్ ఫాలో చేయడం జరిగాయి. దీనిపై ఇప్పుడు అభిమానులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

# టీ20 ప్రపంచకప్ వీరులకు ఘన స్వాగతం..
# జనసంద్రమైన ముంబై..

టి20 ప్రపంచకప్ 2024 లో విశ్వవిజేతగా నిలిచిన టీమిండియా (%ుఱఎ ×అఱఱ%) స్వదేశానికి చేరుకుంది.

జూన్ 29న టి20 ప్రపంచకప్ లో భారత్ చాంపియన్ గా నిలవగా.. తుపాను కారణంగా టీమిండియా అక్కడే చిక్కుకుపోయింది. తాజాగా ప్రత్యేక విమానంలో గురువారం ఉదయం 6 గంటలకు ఇండియాకు చేరుకుంది. బార్బడోస్ నుంచి నేరుగా ఢిల్లీ ఎయిర్ పోర్ట్ కు చేరిన టీమిండియా ప్లేయర్లు.. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ప్రపంచకప్ విశేషాలను మోదీతో పంచుకున్నారు. టీమిండియాను అభినందించిన మోదీ.. వారితో అల్పాహారం తీసుకున్నారు. అనంతరం టీమిండియా ముంబైకి చేరుకుంది.

ఇక ముంబై ఎయిర్ పోర్ట్ నుంచి వాంఖడే స్టేడియం వరకు ర్యాలీని ఏర్పాటు చేయగా.. రోడ్లన్ని జనసంద్రంగా మారాయి. మెరైన్ డ్రైవ్ మీదుగా ర్యాలీ సాగనుండగా ఇప్పటికే ఫ్యాన్స్ అక్కడి చేరుకున్నారు. టీమిండియా అభిమానులతో మెరైన్ డ్రైవ్ నిండిపోయింది. ఒక పక్క సముద్రపు అలల శబ్దం.. మరోవైపు భారత్ మాతాకి జై నినాదాలతో ఆ ప్రాంతం అంతా హోరెత్తిపోతుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

గురువారం సాయంత్రం వాంఖడే స్టేడియంలో టీమిండియా ప్లేయర్లకు సన్మాన కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో టీమిండియా మాజీ ప్లేయర్లు పాల్గొననున్నారు. ఇక అభిమానులకు ఉచితంగా



వాంఖడే స్టేడియంలోకి వెళ్లే అవకాశాన్ని ముంబై క్రికెట్ సంఘం కల్పించింది.

ముంబైలో భారీ వర్షం

అయితే గురువారం సాయంత్రం ముంబైలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది. టీమిండియా సన్మాన కార్యక్రమం గురువారం సాయంత్రం 6 గంటలకు మొదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మాజీ ప్లేయర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు రాజకీయ నాయకులు పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**